

ఇరుముడితో దుర్గమ్మ సన్నిధికి భవానీలు

దీక్షతో..

- భవానీ దీక్షల విరమణ ఉత్సవాలు ప్రారంభం
- స్థానికంగా ఉన్న భవానీల రాక
- హోమగుండం వెలిగించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన ఈవో



ఇంద్రకీలాద్రిపై దీక్ష విరమణ చేస్తున్న భవానీలు

విజయవాడ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీ లాద్రిపై భవానీ దీక్షల విరమణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు జరిగే దీక్షల విరమణకు శనివారం ఉదయం 6.30 గంటలకు అంకు రార్పణ జరిగింది. తొలుత వైదిక కమిటీ సభ్యులు, అర్చకు లు, ఈవో రామా రావు ప్రధానాలయంలో అమ్మవారికి హారతులిచ్చారు. అక్కడి నుంచి కాగ డాతో వేద మంత్రో చ్చారణ నడుమ మహామండపం వద్ద ఉన్న హోమ గుండాల వద్దకు చేరుకున్నారు. అగ్నిహోత్రంలో ఉన్న కట్టెలను వెలిగించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక భక్తులను దర్శనానికి అనుమతించారు. తొలిరోజు విజయవాడ పరిసర ప్రాంతాలకు చెందిన భవానీలు వచ్చారు. ఇరుము డులతో ఇంద్రకీలాద్రి చుట్టూ గిరిప్రదక్షిణ చేసిన భవానీలు అనంతరం క్యూలైన్లలోకి చేరుకున్నారు. దర్శనం అయ్యాక మహామండపం కింద గురుభవానీలతో ఇరుముడులను ఇప్పించుకున్నారు. ఆ తర్వాత దీక్షా విరమణ చేశారు. హోమగుండం వద్ద ప్రదక్షిణలు పూర్తయ్యాక తలనీలాలు సమర్పించుకోవడానికి వెళ్లారు.

మొదటిరోజు నామమాత్రంగా..

మొదటిరోజు విజయవాడ పరిసర ప్రాంతాల్లోని భవానీలు రావడంతో పెద్దగా రద్దీ కనిపించలేదు. క్యూలన్నీ ఖాళీగానే ఉన్నాయి. భవానీల కంటే మామూలు భక్తుల సందడి ఎక్కువగా కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు మొత్తం 28 వేల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. అన్నదానంలో 18 వేల మంది భోజనాలు చేశారు. 4,183 మంది అమ్మవారికి తలనీలాలు సమర్పించుకున్నారు. 1.20 లక్షల లడ్డూలను విక్రయించారు. సాయంత్రం నుంచి భవానీల రాక మొదలైంది.



నాడు

గుంతలమయంగా మారిన గుడివాడ-కంకిపాడు రహదారి

జిల్లాలో నాలుగు నియోజకవర్గాల గుండా సాగే గుడివాడ - కంకిపాడు ప్రధాన రహదారి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. గోతులమయంగా ఉన్న రోడ్డుకు రాష్ట్ర విపత్తుల రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన నిధులతో మరమ్మతులు చేపట్టింది. ఇప్పటికే వెంట్రప్రగడ-నందమూరు అడ్డరోడ్డు వరకు 2.2 కిలోమీటర్ల మేర రహదారికి రూ.40లక్షల వ్యయంతో మరమ్మతులు పూర్తి చేసింది. రూ.5 కోట్లతో భూషణగుళ్ల రోడ్డు నుంచి వెంట్రప్రగడ వరకు మరమ్మతులకు టెండర్లు పిలిచింది. రూ.1.80 కోట్లతో నందమూరు అడ్డరోడ్డు నుంచి పునాదిపాడు వరకు మరమ్మతులకు త్వరలో టెండర్లు పిలవనుంది.



నేడు

గుడివాడ-కంకిపాడు రహదారిలో చేస్తున్న మరమ్మతు పనులు

గుంతల రోడ్డుకు మోక్షం

- గుడివాడ-కంకిపాడు రహదారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చొరవ
- రూ.40లక్షలతో వెంట్రప్రగడ నుంచి నందమూరు అడ్డరోడ్డు వరకు మరమ్మతులు పూర్తి
- రూ.5 కోట్లతో భూషణగుళ్ల రోడ్డు నుంచి వెంట్రప్రగడ వరకు మరమ్మతులకు టెండర్లు
- రూ.1.80 కోట్లతో నందమూరు అడ్డరోడ్డు నుంచి పునాదిపాడు వరకు మరమ్మతులకు త్వరలో టెండర్లు

ఆంధ్రజ్యోతి - గుడివాడ: జిల్లాలోని గుడివాడ, పామర్రు, గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో సుమారు 24 కిలోమీటర్లు పొడవున గుడివాడ - కంకిపాడు ప్రధాన రహదారి విస్తరించి ఉంది. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం ఈ రోడ్డుకు కనీస మరమ్మతులు కూడా చేయకపోవడంతో దారి పొడవునా భారీ గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతూనే ఉంది. అనేక మంది ప్రాణాలు కోల్పోగా, ఎందరో అంగవైకల్యం పొంది దయనీయ స్థితిలో జీవితం గడుపుతున్నారు. ఈ రహదారిలో ప్రయాణమంటే ద్విచక్రవాహనదారులతో పాటు వివిధ వాహనాల డ్రైవర్లు బెంబేలెత్తిపోతున్నారు. ప్రయాణికులు ప్రత్యక్ష నరకమంటే ఏమిటో ఇక్కడ చూస్తున్నారు. ఇటువంటి రోడ్డు గురించి కనీసం అప్పటి ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా అసెంబ్లీలో ప్రస్తావించకపోగా, ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకురాలేదు.

రహదారి నిర్మాణాన్ని కుదించారు..

టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా 2018లో గుడివాడ - కంకిపాడు రహదారి విస్తరణ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ రోడ్ ఫండ్(సీఆర్ఎఫ్) రూ.165 కోట్ల నిధులను మంజూరు చేసింది. వెంటనే ఎన్నికలు రావడంతో పనులు ప్రారంభం కాలేదు. తొలి ప్యాకేజీగా రూ.16 కోట్లతో గుడివాడ-కంకిపాడు మధ్య నాలుగు నియోజకవర్గాల పరిధిలో 21.6 కి.మీల మేర రహదారిని పటిష్టపరచి ఇరువైపులా మీటరు వెడల్పు చేయాల్సి ఉంది. అప్పటి రాష్ట్ర మంత్రి కొడాలి నాని, జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ నిధులను గుడివాడ నియోజకవర్గ పరిధిలో ఐదు కిలోమీటర్ల మేర రహదారి విస్తరణ, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు మరల్చారు. 25 కిలో మీటర్ల రహదారి పనులను కేవలం ఐదు కిలోమీటర్లకు కుదించడం పట్ల అప్పట్లో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. కానీ రహదారి నిర్మాణం కూడా పూర్తి చేయలేకపోయారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు రూ.4 కోట్లు బిల్లు చెల్లించకపోవడంతో భూషణగుళ్ల రోడ్డు నుంచి పెదపారుపూడి వరకు రహదారి నిర్మాణం ఆగిపోయింది. ఎన్నికల ముందు కొంత హడావుడి చేసి సన్నని చిప్స్ తోలి నిర్మాణం చేస్తున్నట్లు షో చేశారు.

మూడేళ్లలో 35 ప్రమాదాలు..

15 మంది మృతి

గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలయ్యాయి. గుడివాడ నుంచి పునాదిపాడు వరకు పెదపారుపూడి, ఉయ్యూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో గత మూడేళ్లలో 35 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వాటిలో సుమారు 15 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. ఇంటి పెద్దను కోల్పోయి అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. 50 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కొందరు అంగవైకల్యం పొందారు. కొందరు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు.

కూటమి ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో పనులు

రాష్ట్ర విపత్తుల రిలీఫ్ ఫండ్‌తో గుడివాడ-కంకిపాడు రహదారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. భూషణగుళ్ల రోడ్డు నుంచి వెంట్రప్రగడ వరకు 7.8 కిలోమీటర్ల మేర మరమ్మతులకు రూ.5కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచారు. పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తొలుత వెంట్రప్రగడ-నందమూరు అడ్డరోడ్డు వరకు 2.2 కిలోమీటర్ల మేర రహదారికి రూ.40 లక్షల వ్యయంతో మరమ్మతులు పూర్తి చేశారు. నందమూరు అడ్డరోడ్డు నుంచి పునాదిపాడు వరకు రూ.1.80 కోట్ల వ్యయంతో టెండర్లు పిలవగా, కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో జాప్యం చేయడంతో టెండరును రద్దు చేశారు. త్వరలోనే మళ్లీ టెండర్లు పిలిచి పనులు చేపట్టేలా ఆర్ అండ్ బీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పాత ఇటుకలతో నిర్మాణం!

కలెక్టరేట్ ప్రహరీ నిర్మాణంలో నిర్లక్ష్యం

రూ.19 కోట్ల అంచనాలతో ఫిబ్రవరిలో పనులు ప్రారంభం

నాసిరకం నిర్మాణ పనులపై సర్వత్రా విమర్శలు



కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద పాత ఇటుకలు

మచిలీపట్నం, డిసెంబరు21(ఆంధ్రజ్యోతి): కృష్ణా కలెక్టర్ కార్యాల యం చుట్టూ ప్రహరీ, ఇతర నిర్మాణాల్లో పాత ఇటుకలు వాడటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రూ.19 కోట్ల అంచనాలతో చేపట్టిన పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కనిపిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. కలెక్టరేట్ చుట్టూ ప్రహరీ, ఇతర నిర్మాణ పనులకు రూ.19 కోట్ల అంచనాలతో ఈ ఏడాది ఫిబ్రవరి 17వ తేదీన శంకుస్థాపన చేశారు. మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులను ఇందుకోసం కేటాయించారు. ఈ పనులను కాంట్రాక్టర్ నాణ్యతతో చేయడంలేదనే వాదన వినిపిస్తోంది. ప్రహరీ గోడకు పిల్లర్లు, గోడకట్టిన తర్వాత, ప్లాస్టింగ్ చేసిన తర్వాత ఈ కట్టడాలకు నీటితో తడిపే పనులు చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. గతంలో కలెక్టరేట్‌లో జరిగే నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు ఒక రిటైర్డ్ ఇంజనీరును నియమించారు. ప్రస్తుతం ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఇటీవల కాలంలో కలెక్టరేట్ ప్రధాన ద్వారం, కలెక్టరేట్ నుంచి కలెక్టర్ బంగ్లాకు వెళ్లేదారిలో గేట్ల వద్ద పనులు చేస్తున్నారు. ఈ పనుల్లో కొత్త ఇటుకలకు బదులుగా పాత ఇటుకలను వాడుతున్నారు. ఈ ఇటుకల్లో నాణ్యతలేదు. రూ.19 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసే ఈ పనుల్లో కీలకమైన ప్రధాన ద్వారం, గేట్లకు పాతఇటుకలను వాడుతున్నా ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. కలెక్టరేట్‌లో నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌కు, కలెక్టరేట్‌లో పని చేసే జిల్లా స్థాయిలో ఉన్న కీలక అధికారికి మధ్య ఒప్పందం కారణంగా కాంట్రాక్టర్ తన ఇష్టా నుసారంగా పనులు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కలెక్టరేట్ వద్దనే ఇంత నాసిరకంగా పనులు చేస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడం వెనుక కారణాలు ఏమై ఉంటాయని చర్చించుకుంటున్నారు.

కృష్ణాడెల్టా, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల కమిటీ చైర్మన్లుగా వెంకటేశ్వరరావు, వీరబాబు

మచిలీపట్నం టౌన్/నందిగామ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ నూతన చైర్మన్‌గా కోడూరు డీసీ చైర్మన్ డి.వెంకటేశ్వరరావు (జనసేన), నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా కోట వీరబాబు(టీడీపీ) ఎన్నికయ్యారు. కృష్ణాడెల్టా ప్రాజెకు వైస్‌చైర్మన్‌గా నిడుమోలు డీసీ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్ (టీడీపీ), ఎన్ఎస్పీకి వైస్ చైర్మన్‌గా ఆళ్ల గోపాలకృష్ణ(టీడీపీ)ను ఎన్నుకున్నారు. 6లో

డీఎంహెచ్‌వోగా డాక్టర్ శర్మిష్ఠ



మచిలీపట్నం, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ ఎస్.శర్మిష్ఠను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనాపరమైన నిర్ణయాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన డీఎంహెచ్‌ల బదిలీల్లో ఏలూరు డీఎంఅండ్‌హెచ్‌వోగా పనిచేస్తున్న శర్మిష్ఠను కృష్ణాజిల్లాకు బదిలీ చేశారు. గతంలో ఆమె జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా పనిచేశారు. ప్రస్తుతం ఇక్కడ డీఎంహెచ్‌వోగా పనిచేస్తున్న గీతాభాయిని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా బదిలీచేశారు. ఇటీవల కాలంలో గీతాభాయి పనితీరుపై పలు ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం వచ్చినా పాత పద్ధతిలోనే వ్యవహరించడం, పరిపాలన గాడితప్పడం, అవినీతి ఆరోపణలతోనే ఇక్కడి నుంచి బదిలీ అయ్యారని ఉద్యోగులు చెప్పుకుంటున్నారు.



ఉచితం మాటున అనుచితం

- భవానీ దీక్ష విరమణ ఉత్సవాల్లో ఓ కాంట్రాక్టర్ చేతివాటం
- భక్తుల ఉచిత సేవలకు అడ్డగోలుగా రుసుము వసూలు
- క్లోక్‌రూమ్‌లు, చెప్పుల స్టాండ్‌ల్లో దోపిడీ
- బ్యాగ్‌కు రూ.20, చెప్పులకు రూ.10 వసూలు
- పట్టించుకోని వీఎంసీ ఎస్టేట్ విభాగం
- కనీసం కనిపించని 'ఉచితం' బోర్డులు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ/చిట్టినగర్): భవానీ దీక్షల విరమణకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భవానీలు, భక్తుల బ్యాగ్‌లు, చెప్పులు భద్రపరచడానికి ఇంద్రకీలాద్రి చుట్టుపక్కల ఐదు ప్రదేశాల్లో క్లోక్‌రూమ్‌లు, చెప్పుల స్టాండ్లను ఏర్పాటు చేశారు. ఇవికాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఏర్పాటు చేయడానికి ఆరో పాయింట్‌ను ఎంపిక చేశారు. ఈ క్లోక్‌రూమ్‌లు, చెప్పుల స్టాండ్ల నిర్వహణకు సంబంధించి వీఎంసీలోని ఎస్టేట్ విభాగం టెండర్లను ఆహ్వానించింది. రథం సెంటర్, వీఎంసీ ఎదురుగా ఏర్పాటుచేసిన క్లోక్‌రూమ్‌లో మూడు షిఫ్టుల్లో 60 మంది పనిచేయాలి. ఒక్కో షిఫ్టులో 20 మంది విధుల్లో ఉండాలి. సీతమ్మవారి పాదాలు, రాజీవ్‌గాంధీ పార్కు ఎదురుగా ఏర్పాటుచేసిన క్లోక్‌రూమ్‌లో నలుగురు చొప్పున మూడు షిఫ్టుల్లో 12 మంది పనిచేయాలి. పున్నమిఘాట్ వద్ద మిగతా 6లో..

రేషన్ ఫ్యాక్టరీ

- సూరంపల్లిలో అక్రమ రేషన్ ఫ్యాక్టరీ బాగోతం
- భాయ్ కనుసన్నల్లో గుట్టుగా నిర్వహణ
- రెండు జిల్లాల బియ్యమంతా ఇక్కడికే సరఫరా
- గోనె సంచుల నుంచి పాలిథిన్ బ్యాగుల్లోకి రీసైక్లింగ్
- ఎంపిక చేసిన మిల్లులు, కాకినాడ, ముంబయి పోర్టుకు తరలింపు
- ఎవరికీ అనుమానం రాకుండా దోస్త్ వాహనాల వినియోగం

నగరానికి చెందిన అక్రమ బియ్యం వ్యాపారి 'భాయ్' రేషన్ దోపిడీలో మరో కోణం వెలుగుచూసింది. రెండు జిల్లాల నుంచి సేకరిస్తున్న రేషన్ అక్రమ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయడానికి ఏకంగా ఓ ఫ్యాక్టరీనే నడుపుతున్న విషయం బయటపడింది.



సూరంపల్లి పారిశ్రామికవాడలో భాయ్ నిర్వహిస్తున్న రేషన్ ఫ్యాక్టరీలో గోనె సంచుల నుంచి పాలిథీన్ సంచుల్లోకి రేషన్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేస్తున్న సిబ్బంది

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : నగరంతో పాటు రెండు జిల్లాల్లోని ఎండీయూ ఆపరేటర్లు, రేషన్ డీలర్ల దగ్గర సేకరించిన బియ్యాన్ని సూరంపల్లి పారిశ్రామికవాడలో అనధికార రేషన్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నారు. ఇక్కడే రీసైక్లింగ్ ప్యాకింగ్ చేస్తున్నారు. మండల లెవల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ల నుంచి నేరుగా వచ్చే పీడీఎస్ బియ్యం బస్తాలను, ఎండీయూ ఆపరేటర్లు, డీలర్ల దగ్గర నుంచి వచ్చే పీడీఎస్ బియ్యం బస్తాలను ఇక్కడ లాట్లుగా దాస్తున్నారు. ప్రభుత్వ పీడీఎస్ బియ్యం సంచులకు ఉన్న ట్యాగ్‌లను కత్తిరించటం, గోనె సంచులను తొలగించటం, బియ్యాన్ని తీసి పాలిథిన్ బ్యాగుల్లో నింపటం, వాటిని ప్యాకింగ్ చేయటం ఇక్కడ జరుగుతోంది. ఇలా ప్యాకింగ్ చేసిన బియ్యం బస్తాలను దోస్త్ వాహనాల్లో గుంటూరు జిల్లాకు తరలిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారం రేషన్ డాన్ 'భాయ్' కనుసన్నల్లో జరుగుతోంది. ఇటీవల సూరంపల్లిలో పోలీసుల దాడుల్లో ఈ రేషన్ ఫ్యాక్టరీ బాగోతం బయటపడింది. కానీ, పోలీసులు దీనిని రేషన్ బియ్యం గోడౌన్‌గా భావించారు. బియ్యం మిగతా 6లో..

కోర్టు స్టే ఉన్నా రైతుల భూముల్లో తవ్వకాలు | మారని తీరుతో మార్పు ఎలా? 8లో | దుర్గమ్మ సన్నిధిలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి

ఆంధ్రజ్యోతి

కార్ అండ్ బైక్ రేస్



డిసెంబర్ నెల కూపన్ నంబర్ - 2

పాఠకుని పూర్తి పేరు : ....
డోర్ నెంబరు : ....
వీధి పేరు : ....
గ్రామం / పట్టణం : ....
మండలం : ....
జిల్లా : ....
పోస్టల్ పిన్‌కోడ్ : ....
ఫోన్ నంబర్ : ....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది డిసెంబర్ నెల రెండవ కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి మీ వద్దనే ఉంచి మూడు నెలలు అయిన తర్వాత మొత్తం 9 కూపన్లను మూడు సెట్లుగా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.



నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.

* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.

కూపన్లు పంపవలసిన చిరునామా

ఆంధ్రజ్యోతి కార్యాలయం : సర్వేనెం. 70/1-2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా - 521107.
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411604,
డి.జి.యం : 9885821929, బి.యం : 9985411234





ఇంద్రకీలాద్రిపై దీక్షలు విరమణ చేస్తున్న భవానీలు, కృష్ణవేణి ఘాట్‌లో జల్లుస్నానాలు చేస్తున్న భక్తులు



తొలిరోజు సజావుగా..

ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షల విరమణ

భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యం ● ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా నిరంతర పర్యవేక్షణ: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

వన్‌టౌన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో భవానీ దీక్షల విరమణ కార్యక్రమం తొలిరోజు శనివారం సజావుగా సాగుతోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ భవానీ దీక్షల విరమణల కార్యక్రమాన్ని పరిశీలించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా చేసిన ఏర్పాట్లు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆయన తెలిపారు. మోడల్ గెస్ట్‌హౌస్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించి, సీసీటీవీలు, డ్రోన్ విజువల్స్‌ను పరిశీలించారు. క్యూలైన్లను పరిశీలించి, భవానీ భక్తులతో ఏర్పాట్లపై మాట్లాడారు. చిన్నారులు తప్పిపోతే జాడను వెంటనే తెలుసుకునేందుకు దుర్గమ్మ ఆలయం అందుబాటులోకి తెచ్చిన చైల్డ్ మానిటరింగ్ సిస్టమ్(సీఎంఎస్) పనితీరును ఆయన పరిశీలించారు. స్వయంగా చిన్నారుల చేతికి క్యూ ఆర్ కోడ్ బ్యాండ్ వేశారు. ఘాట్లు, క్యూలైన్లు, హోమగుండాలు, గిరిప్రదక్షిణ, అన్నప్రసాదం పంపిణీ పాయిం ట్ల వద్ద రద్దీని, భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. డ్రోన్ దృశ్యాలను నిరంతరం పరిశీలిస్తూ పరిస్థితులను చక్కదిద్దుతున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సూచిక బోర్డులు, పబ్లిక్ అడ్రెసింగ్ వ్యవస్థ ద్వారా నిరంతర సూచనలు ఇస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

భవానీలకు సకల ఏర్పాట్లు

భవానీపురం: సుదూర ప్రాంతాల నుంచి భవానీ దీక్షల విరమణకు వచ్చిన భక్తులకు దేవాదాయశాఖ, వీఎంసీ అధికారులు సకల ఏర్పాట్లు చేశారు. తొలిరోజు రద్దీ తక్కువగా ఉండడంతో పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం కృష్ణవేణి, పద్మావతి ఘాట్ల వద్ద భవానీల రద్దీ లేదు. జల్లుస్నానాలను భక్తులు సాఫీగా చేశారు. ఘాట్ల వద్దనే పిల్లర్ నుంచి పిల్లర్‌కు 100 అడుగుల నుంచి 200 అడుగులకు ఒక శానిటరీ ఇన్‌స్పెక్టర్, 15 మందికిపైగా పారిశుధ్య సిబ్బందిని నియమించారు. ఘాట్లలో వ్యర్థాలను ప్లాస్టిక్ డబ్బాల్లోకి నింపి, వెంటనే మెయిన్‌రోడ్డుపై సిద్ధంగా ఉంచిన ట్రాక్టర్లలో నింపి, డంప్ యార్డుల్లోకి తరలించారు. ఎక్కడక్కడే ఎరుపురంగు దుస్తులను వదిలేయడంతో వాటిని పారిశుధ్య సిబ్బంది ప్లాస్టిక్ డబ్బాల్లోకి ఎత్తి మరో ట్రాక్టర్లలోకి ఎక్కిస్తున్నారు. ఘాట్ల వద్ద హోంగార్డు, మహిళా సిబ్బంది, ఎస్‌ఐలు అడుగడుగునా జల్లెడ పడుతుండటంతో భక్తుల రాకపోకలు ప్రశాంతంగా సాగుతున్నాయి. ఘాట్ల వద్ద, ప్రకాశం బ్యారేజీ, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, బస్టాండ్, రైల్వేస్టేషన్, మార్కెట్ల వద్ద రూట్లను తెలిపే సూచికలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయడంతో భవానీలు గమ్యస్థానాలకు చేరుకోవడం సులభం అయ్యింది.



భక్తులతో మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

మగ క్షురకులతో మహిళల కేశ ఖండన

అజిత్‌సింగ్‌నగర్: దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలోని కేశ ఖండనశాలలో మహిళలకు మగ క్షురకులు కేశ ఖండన చేస్తున్నారు. స్నానాల ఘాట్ ఎదురుగా దేవస్థాన అధికారులు కేశ ఖండనశాల ఏర్పాటు చేశారు. మహిళలకు ప్రత్యేక కేశ ఖండనశాల ఏర్పాటు చేసినా మగవారే క్షురకులుగా ఉన్నారు. మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేశ ఖండనశాలలో మహిళా క్షురకులు ఉంటే బాగుంటుందని భక్తులు కోరుతున్నారు.



మహిళకు తలనీలాలు తీస్తున్న క్షురకుడు



అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భవానీలు



కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా

దేవనబోయిన వెంకటేశ్వరరావు

›› వైస్ చైర్మన్‌గా వల్లూరిపల్లి గణేష్

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ నూతన చైర్మన్‌గా కోడూరు డీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు(జనసేన), వైస్ చైర్మన్‌గా నిడుమోలు డీసీ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్(టీడీపీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మచిలీపట్నం కలెక్టరేట్‌లో ప్రాజెక్టు కమిటీ ఎన్నిక నిర్వహించారు. దేవనబోయిన అభ్యర్థిత్వాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రతిపాదించారు. చైర్మన్, వైస్ చైర్మన్లను ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు సత్కరించారు. ఐదేళ్ల పాలనలో సాగునీటికాలువలు, డ్రెయిన్ల పూడికలు తీయలేదని, రానున్న కాలంలో కాలువ చివరి భూములకూ సాగునీరందించేందుకు దేవనబోయిన వెంకటేశ్వరరావు కృషి చేయాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని, రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తోందని మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. డీఆర్వో చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణకు నియామక పత్రం అందిస్తున్న అధికారులు, పక్కన టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ

చైర్మన్‌గా కోట వీరబాబు

›› వైస్ చైర్మన్‌గా ఆళ్ల గోపాలకృష్ణ

నందిగామ, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా కోట వీరబాబు(టీడీపీ), వైస్ చైర్మన్‌గా ఆళ్ల గోపాలకృష్ణ(టీడీపీ) ఎన్నికయ్యారు. శనివారం విజయవాడలోని జలవనరుల శాఖ కార్యాలయంలో అధికారులు ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు నిర్వహించారు. 17 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీల చైర్మన్లు ప్రాజెక్టు కమిటీని ఎన్నుకున్నారు. టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, శ్రీరాం రాజగోపాల్, వర్ల కుమార్‌రాజా, టీడీపీ నాయకుడు గన్నే వెంకటనారాయణ(అన్న), బొమ్మసాని సుబ్బారావు, జంపాల సీతారామయ్య అభినందించారు.

ఆయకట్టు చివరి భూములకూ నీరందిస్తా: కోట వీరబాబు

ఆయకట్టు చివరి భూములకూ నీరందించడమే లక్ష్యంగా పని చేస్తానని ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు తెలిపారు. తనకు పదవి రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్‌కకృతజ్ఞతలు తెలిపారు. తనకు అండగా నిలిచిన జిల్లా ఎమ్మెల్యేలకు, ఎంపీకి రుణపడి ఉంటానన్నారు.

సూర్య ఘర్‌తో ప్రతి ఇంటికీ ఆర్థిక స్వావలంబన

›› సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పిలుపు

వన్‌టౌన్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జిల్లాలోని ప్రతి ఇంటా సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ పథకంతో ఆర్థిక స్వావలంబన వెలుగులు నిండాలని, పథకాన్ని సద్వినియోగం చేసుకుని భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని వారసత్వ సంపదగా అందిద్దామని ప్రజలకు కలెక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో డీఆర్డీయే, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలకు పీఎం సూర్య ఘర్ పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ పథకం కింద రూ.2లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ.78వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ.20 వేలు లబ్ధిదారు వాటా పోనూ మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. నాలుగైదేళ్లలోనే పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుందని, 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ పొందొచ్చని తెలిపారు. అవసరాలకు సరిపోయాక, మిగిలిన సౌరవిద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా యూనిట్‌కు రూ.2.09 ఆదాయం పొందొచ్చన్నారు. గత మూడు నెలల్లో జిల్లాలో సూర్య ఘర్ కనెక్షన్లకు విద్యుత్ సంస్థలు రూ.22 లక్షలు చెల్లించాయని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 601 సూర్య ఘర్ కనెక్షన్లు ఉన్నాయని, వీటిని రెండు లక్షలకు చేర్చి పథకం అమల్లో జిల్లాను నంబర్ 1గా నిలపాలని, ఇందులో స్వయం సహాయక సంఘాల మహిళా శక్తి కీలక భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. 200 యూనిట్లలోపు ఉచిత్ విద్యుత్ పొందుతున్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సూర్య ఘర్ పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటుకు చేస్తామన్నారు. సొంత ఇల్లు, విద్యుత్ కనెక్షన్ ఉన్నవారెవరైనా సూర్య ఘర్ వెబ్‌సైట్‌లో సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. సమీప సచివాలయం లేదా విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ పథకం కింద రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్డీయే పీడీ కె.శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఈ ఎ.మురళీమోహన్, సూర్య ఘర్ నోడల్ అధికారి ఎం.భాస్కర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకటరమణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తదితరులు

కొల్లు వెంకటరమణకు ఘన నివాళి

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకటరమణ చిత్రపటానికి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం టీడీపీ కార్యాలయ ఆవరణలో వెంకటరమణ సంతాప సభ నిర్వహించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, తంగిరాల సౌమ్య, వర్ల కుమార్‌రాజా, బొమ్మిడి నాయకర్, వెనిగండ్ల రాము, వసంత కృష్ణప్రసాద్, కామినేని శ్రీనివాస్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం తదితరులు సంతాప సభలో పాల్గొన్నారు.



పాల ఫ్యాక్టరీలో కేక్ కట్ చేస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పక్కన ఎండీ కొల్లి ఈశ్వరబాబు

పాల ఫ్యాక్టరీలో సెమీక్రిస్మస్ వేడుకలు

›› పాడిరైతులకు, వినియోగదారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు

చిట్టినగర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): క్రీస్తు బోధనలు ఆచరణీయమని కృష్ణా మిల్క్ యూనియన్(విజయ డెయిరీ) చైర్మన్ చలసాని అంజనేయులు అన్నారు. శనివారం పాల ఫ్యాక్టరీలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన కేక్ కట్ చేశారు. పాడి రైతులకు వినియోగదారులకు, సమితి సిబ్బందికి క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఫాదర్ జేసుదాసు, సిస్టర్ కీర్తి ప్రత్యేక ప్రార్థన చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, సమితి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచితం మాటున

అనుచితం

(5వ పేజీ తరువాయి)

ఏర్పాటుచేసిన క్లోక్‌రూమ్‌లో షిఫ్టుకు ఆరుగురు చొప్పున.. మూడు షిఫ్టుల్లో 18 మంది విధుల్లో ఉండాలి. ఇవికాకుండా అత్యవసర కౌంటర్‌లో షిఫ్టుకు నలుగురు చొప్పున మూడు షిఫ్టుల్లో 12 మంది ఉండాలి. మొత్తంగా 174 మందిని ఈ కౌంటర్లలో నియమించాలి. ఇలా కౌంటర్లను నిర్వహిం చినందుకు కాంట్రాక్టర్‌కు వీఎంసీ.. ఒక్కో ఉద్యోగికి రోజుకు రూ.600 చొప్పున చెల్లిస్తుంది. 25వ తేదీ వరకు మొత్తంగా వీఎంసీ రూ.5.22 లక్షలను కాంట్రాక్టరుకు చెల్లిస్తుంది. ఈ కౌంటర్లలో భక్తులు, భవానీల వస్తువులను, చెప్పులను భద్రపరిచినందుకు వారి నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకూడదు. కానీ, కాంట్రాక్టర్ దీన్ని ఉల్లంఘించి బ్యాగ్‌కు రూ.20, చెప్పులకు రూ.10 వసూలు చేస్తోంది.

'ఎస్టేట్' ఏం చేస్తున్నట్టు?

క్లోక్‌రూమ్‌లు, చెప్పుల స్టాండ్ల నిర్వహణకు టెండర్లను ఆహ్వానించిన ఎస్టేట్ విభాగం వాటిని పర్యవేక్షించాలి. టెండర్లు ఖరారు చేసి కాంట్రాక్టరును ఎంపిక చేయగానే, ఈ విభాగం చేతులు దులిపేసుకుంది. ఈ కౌంటర్లలో ఎలాంటి రుసుము వసూలు చేయకుండా.. పరిశీలించేందుకు ఎస్టేట్ విభాగానికి చెందిన సిబ్బందిని నియమించాలి. ఆ పని చేయట్లేదు. కనీసం ఉచిత బోర్డులను కూడా ఏర్పాటు చేయలేదు. ఇలా బోర్డులు ఏర్పాటుచేసినప్పటికీ కౌంటర్లలో సిబ్బంది భక్తులను దబాయించి మరీ డబ్బు వసూలు చేస్తున్నారు. గత ఏడాది భవానీ దీక్షల విరమణ సమయంలో ఈ మహిళా కాంట్రాక్టర్ రూ.160కు టెండరును దాఖలు చేయగా, ఈసారి ఏకంగా రూ.600కు దాఖలు చేసింది. వీఎంసీ నుంచి వచ్చే డబ్బుతో పాటు భక్తుల నుంచి డబ్బు వసూలు చేసేందుకు తగిన సిబ్బందినే ఇక్కడ నియమించుకుంది. కాగా, ఉచితంగా సేవలు అందజేయాల్సిన కౌంటర్లలో ఈ దోపిడీ ఏమిటని భక్తులు మండిపడుతున్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం

భవానీ దీక్షల విరమణ సందర్భంగా భక్తుల చెప్పులు, బ్యాగులను వీఎంసీ ఏర్పాటుచేసిన క్లోక్‌రూమ్‌లో ఉచితంగా భద్రపరుచుకునే సదుపాయం కల్పించాం. ఇక్కడ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఇలా వసూలుచేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం. భక్తులకు తెలిసేలా 'ఉచిత' బోర్డులు ఏర్పాటుచేస్తాం.

- టి.శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్

రేషన్ ఫ్యాక్టరీ

(5వ పేజీ తరువాయి)

నిల్వలనే చూశారు తప్ప, గోడౌన్‌లో ఏం జరుగుతుందో పట్టించుకోలేదు.

ఏం చేస్తున్నారు..?

వాస్తవానికి ఇది రేషన్ గోడౌన్‌కాదు.. రేషన్ ఫ్యాక్టరీగా ఉంది. ఇక్కడ గోనె సంచుల నుంచి బియ్యాన్ని తీసి పాలిథిన్ సంచుల్లోకి మారుస్తున్నారు. అంటే బియ్యాన్ని రీ సైక్లింగ్ చేస్తున్నారు. వందలాది పాలిథిన్ బస్తాలు ఇక్కడున్నాయి. ఎంఎల్‌ఎస్ పాయింట్లు, ఎండీయూ ఆపరేటర్లు, రేషన్ డీలర్ల నుంచి దిగుమతి చేసుకున్న గోనె సంచులతో కూడిన బియ్యం బస్తాలు కనిపిస్తున్నాయి. ఇంత భారీసంఖ్యలో రేషన్ బియ్యం రీ సైక్లింగ్ చేస్తుంటే సివిల్ సప్లయిస్ అధికారులు, నిఘా సంస్థలు పట్టించుకున్న దాఖలాలు లేవు. గతంలో ఎల్ఎల్‌ఎస్ పాయింట్లలో నిర్వహించిన ఆక్షన్‌లో భాగంగా కొనుగోలు చేసిన బియ్యపు రశీదుల జిరాక్స్ కాపీలను దగ్గర పెట్టుకుని పాలిథిన్ సంచులను దోస్త్ వాహనాల్లో ఎక్కించి, ఎంపిక చేసుకున్న మిల్లులకు, కాకినాడ పోర్టుకు, ముంబయి పోర్టుకు తరలిస్తున్నారు. ఇంత పెద్దస్థాయిలో రీ సైక్లింగ్ చేస్తుంటే సివిల్ సప్లయిస్ అధికారులు పట్టించుకోవటం లేదు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ బియ్యం కార్యకలాపాలపై దాడులు చేస్తుంటే, ఉమ్మడి కృష్ణాజిల్లాలో మాత్రం సివిల్ సప్లయిస్, విజిలెన్స్ శాఖలు నిద్రపోతున్నాయి.

'దోస్త్' వాహనాల్లో అక్రమ రవాణా

రేషన్ అక్రమ బియ్యం సామ్రాజ్యాన్ని నడుపుతున్న భాయ్ పేదల బియ్యాన్ని తరలించడానికి దోస్త్ వాహనాలను ఎంచుకున్నాడు. సొంతంగా కొనుగోలు చేసిన దోస్త్ వాహనాల్లో ఈ రవాణా జరుగుతోంది. ఒక్కో దోస్త్ వాహనంలో 80 వరకు రేషన్ బస్తాలను తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. ఈ వాహనాలను ఎక్కువగా కూరగాయలు తరలించటానికి ఉపయోగిస్తారు. అనుమానం రాకుండా ఉండటానికి వీటిని ఎంచుకున్నాడు. రేషన్ బియ్యాన్ని భారీగా సేకరిస్తే తన దగ్గర ఉన్న ఉన్న వాహనాలతో పాటు ప్రైవేట్ వాహనాలు కూడా సమకూర్చుకుంటున్నాడు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	99,107, 118
చికెన్ విత్ స్కిన్	190
చికెన్ స్కిన్‌లెస్	200

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 580

ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డీఎం శివాజీ

గన్నవరం, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలు సద్వినియోగించుకోవాలని డిపో మేనేజర్ పి.శివాజీ తెలిపారు. వచ్చే నెల 18వ తేదీ వరకూ కార్గో డోర్ డెలివరి మాసోత్సవంలో భాగంగా శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శివాజీ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 80 ముఖ్యమైన పట్టణాల్లో బస్ స్టేషన్‌కు పది కిలోమీటర్ల దూరంగా ప్రదేశాలకు పార్శిళ్ళు, కొరియర్ కవర్‌లు ఇంటి వద్దనే డెలివరి చేస్తామన్నారు. గన్నవరం, హనుమాన్ జంక్షన్ బస్ట్ స్టాండ్‌లో డోర్ డెలివరి చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు.

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్ల నిర్మాణం
- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం / హనుమాన్‌జంక్షన్‌రూరల్ డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం నాణ్యవంతంగా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. స్థానిక వీనస్ సెంటర్ నుంచి ఇండియన్ బ్యాంక్ వరకూ రూ.18లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం దిశా, దశ మారుస్తానన్నారు. గ్రామాల్లో టీడీపీ ప్రభుత్వం తోనే రోడ్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. మల్లవల్లికి సీఎం చంద్రబాబు పునరజ్జీవం పోశారన్నారు. వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ఉప సర్పంచ్ పాలడుగు నాని, ఎంపీటీసీలు పడమట రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, ఎంపీడీవో టి.స్వర్ణలత, పీఆర్ డీఈ టి.శ్రీని వాసరావు, ఏఈ దాసు, పంచాయితీ కార్యదర్శి చెన్న కేశవరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, జాస్తి శ్రీధర్, కాసన్నేని రంగాబాబు, బోయపాటి బసవపూర్ణ య్య(నల్లబాబు), గొంది శివకోటేశ్వరరావు, జాస్తి పణిశేఖర్, యనమదల సతీష్, యలమంచిలి వెంకటరత్నం, బోయపాటి బుల్లియ్య, జనసేన నాయకుడు చిమట రవివర్మ, బీజేపీ నాయకులు, నల్లూరి కోటేశ్వరరావు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రంగయ్యప్పారావుపేట రహదారికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

రామన్నగూడెం రహదారికి..

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాలను కల్పించడంతో పాటు యువతకు ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రూ.5.41కోట్ల ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన(పీఎంజీఎస్‌వై) నిధులతో ఎంఎన్‌కే రహదారి నుంచి రంగయ్యప్పారావుపేట మీదుగా రామన్నగూడెం రహదారికి శనివారం ఆయన శంకుస్థాపన పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకొల్లు అన్నామణి, శేఖర్, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, మూల్పూరి సాయికళ్యాణి, టీడీపీ నాయకులు పొట్లూరి ప్రసాద్, దోనె ఆశోక్, పుట్టా సురేష్, మొవ్వా వెంకటేశ్వరరావు, మండాడి రవీంద్ర, అట్లూరి శ్రీనివాస్, పొట్లూరి రాము, పవన్, అన్నే చైతన్య, మున్నంగి బాబూరావు, లింగం శ్రీధర్, మాదాల శ్రీనివాసరావు, చలసాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యార్లగడ్డను మార్యాద పూర్వకంగా కలిసిన ఆళ్ల గోపాలకృష్ణ

సాగునీటి సంఘాల ఎన్నికల్లో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన ఆళ్ల గోపాలకృష్ణ శనివారం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిసారు. కాకులపాడు ప్రైవేటు కార్యక్ర మంలో ఉన్న ఎమ్మెల్యే యార్లగడ్డను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మడిచర్ల డీసీ చైర్మన్ దేవినేని సత్యనారాయణ, కాకులపాడు డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ పాల్గొన్నారు.

వెయింటింగ్ హాల్ ప్రారంభం

హనుమాన్‌జంక్షన్ : ఓటమిని విజయానికి లక్ష్యంగా ఎంచుకున్నపుడే గొప్ప విజయం సాధించవచ్చని విద్యార్థినులకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. శనివారం స్థానిక గుడివాడ రోడ్డులోని జేఎంజే మహిళా జూనియర్ కళాశాలలో శ్రవంతి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన పేరెంట్స్ వెయింటింగ్ హాల్‌ను ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ అంతోనమ్మ సత్యప్రసాద్, శ్రీదేవి దంపతులను సత్కరించారు. దీనికి ముందు మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకట బాలవర్ధనరావుతో కలిసి విశ్రాంతి మందిరం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు, నాయకులు నూలు నరిసింహారావు, అట్లూరి శ్రీనివాసరావు, గన్నవరం, బాపులపాడు, వేలేరు జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంలు జగదీష్, టీవీ.నాగేశ్వరరావు, విజయ్ పాల్గొన్నారు.



స్టేట్‌బ్యాంకు ఎదుట అడ్డదిడ్డంగా వాహనాలు నిలపడంపై బ్రాంచ్ మేనేజర్‌కు సూచనలిస్తున్న సీఐ టీవీవీ రామారావు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

ఉయ్యూరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కాటూరురోడ్డులో సెంట్రల్ పార్కింగ్‌తో పాటు రోడ్డుకిరువైపులా ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు ఇతర వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వారితో పాటు రోడ్డుపక్క షాపుల వారికి సీఐ టీవీవీ రామారావు శనివారం క్లాస్ తీసుకున్నారు. సెంట్రల్ పార్కింగ్‌లో ద్విచక్రవాహనాలు, కార్లు, అంబులెన్స్‌లు, ఆటోలు ఇతర వాహనాలు నిలపడమే కాక రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలపడంవల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. దీంతో సీఐ స్పందించి కాటూరు రోడ్డులో పర్యటించి పరిశీలించారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న టీడీపీ జిల్లా కార్యదర్శి అన్నే ధనయ్య

200 మందికి వైద్య పరీక్షలు

కంకిపాడు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పలూరు గ్రామంలో ఆపిల్ ఎలివేటర్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని టీడీపీ జిల్లా కార్యదర్శి అన్నే ధనయ్య ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు చలసాని రాధాకృష్ణ, కనగాల సుబ్బారావు, కొల్లు గాంధీ, కొణతం సుబ్రహ్మణ్యం, కొండవీటి శివయ్య, కలపాల రాజేష్, పామర్తి వీరస్వామి, అచ్చిబాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఆర్ కిషోర్

ఘనంగా సెమీ క్రిస్మస్

గన్నవరం, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : యేసు క్రీస్తుమార్గం అనుసరణీయమని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఆర్ కిషోర్ అన్నారు. బాలుర క్రీడా ప్రాంగణ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో శనివారం ఉదయం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ, క్రీస్తు పుట్టుకతోనే లోకానికి వెలుగు వచ్చిందన్నారు. ఎస్.నాగేశ్వరరావు, బాబూరావు, ముక్కామల సుబ్బారావు పాల్గొన్నారు.



ధ్యానం చేస్తున్న సభ్యులు

సాత్విక్ యోగాలో ప్రపంచ ధ్యాన్య దినోత్సవం

ఉయ్యూరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ధ్యానం సర్వార్ధ సాధన మని ధ్యానం వల్ల ఆధ్యాత్మిక ప్రయోజనాలతో పాటు అనేక రకాల ప్రయోజ నాలు కలుగుతాయని ప్రముఖ యోగా గురువు కృష్ణ అన్నారు, ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకుని స్థానిక సాత్విక్ యోగా శిక్షణ కేంద్రంలో సభ్యులకు శనివారం ధ్యానం చేయించి అందువల్ల కలిగే ప్రయోజనాలు సవివరంగా తెలియజేశారు. శిక్షణ కేంద్రం చైర్మన్ కుటుంబరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, మహీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ

కంకిపాడు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంకిపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ బండి జ్యోతి పాల్గొని కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివరామకృష్ణ, చవట శంకరరావు మద్దుల గోవిందరావు, లియో మెంబర్లు రవితేజ మనోహర్, అరుణ్, సుబాష్ తదితరులు పాల్గొన్నారు.



కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బండిజ్యోతి



ఆళ్ల గోపాలకృష్ణను సత్కరిస్తున్న సర్పంచ్ కసుకుర్తి రంగామణి, టీడీపీ నాయకులు

జోన్ 3లో చివరి భూములకు సాగర్ జలాలు

- ఎన్ఎస్‌పీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి) : నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ పరిధిలోని చివరి ప్రాంతాలకు సాగర్ జలాలు అందజేసేలా, చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను ఆయకట్టుదారులకు అందజేసేలా కృషి చేస్తానని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ హామీ ఇచ్చారు. రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి అధ్యక్షతన శనివారం నిర్వహించిన అభినందన సభలో ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, నీటి సంఘాల నాయకులు ఎన్ఎస్‌పీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నికైన ఆళ్ల గోపాలకృష్ణను ఘనంగా సత్కరించారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకు

వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

పెనమలూరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని ప్రముఖ ఫ్రెంచ్ నవలా రచయిత పీ వెంకట్ పేర్కొన్నారు. శనివారం పోరంకి బాష్యం బ్లూమ్స్ పాఠశాలలో జరిగిన స్టీమ్ ఎక్స్‌పో-2024 వైజ్ఞానిక ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి సాధించాలంటే సాంకేతిక విజ్ఞానం విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రిన్సిపాల్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

ప్రసాదంపాడులో రికార్డు స్థాయిలో టీడీపీ సభ్యత్వ నమోదు



టీడీపీ సభ్యత్వ నమోదు చేస్తున్న ప్రసాదంపాడు గ్రామ టీడీపీ నేతలు

ప్రసాదంపాడు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రసాదంపాడు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో 7వేల మందికి సభ్యత్వం నమోదు చేసినట్లు టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గూడవల్లి నరసింహారావు అన్నారు. శనివారం ప్రసాదంపాడు గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి కృష్ణాజిల్లాలో అత్యధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేసి రికార్డు సృష్టించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బొప్పన హరికృష్ణ, దాసరి గోకుల్ సాయి, గూడవల్లి రవీంద్రబాబు, నెక్కంటి శ్రీదేవి, దాసరి శ్వేత, నూతి సుభాషిణి, గద్దె శివకుమారి పాల్గొన్నారు.

రూ. 54.16 కోట్లతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే బోడె ప్రసాద్



కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఇతర నాయకులు

కంకిపాడు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అధికారంలోకి వచ్చిన ఈ ఆరు నెలల్లోనే రూ. 54.16 కోట్లతో 393 రహదారులు, డ్రెయిన్లు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. కంకిపాడు మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చి ఆరునెలలు కావడంతో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, అపరిష్కృతంగా ఉన్న సిద్ధార్థ కాలేజీ వద్ద వంతెనను అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామన్నారు. యనమల కుదురు, కుందేరు డ్రైవన్ కాలువపై వంతెన నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పల్లె పండుగలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీకు అనుగుణంగా రూ. 3 కోట్లతో చేపట్టిన కంకిపాడు, రొయ్యూరు రహదారులు పనులు 70శాతం పనులు పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవినేని రాజా, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మీ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వెలగపూడి శంకరబాబు, సీనియర్ టీడీపీ నాయకులు తుమ్మ లపల్లి హరికృష్ణ, అన్నేధనయ్య, సుదిమళ్ల రవీంద్ర, కోయా ఆనంద్ ప్రసాద్, సెంగపు రంగారావు, పులి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు ముప్పా రాజ, పులి శ్రీనివాసరావు, బి. నాగరాజు పాల్గొన్నారు.



బహుమతులు సాధించిన విద్యార్థులు

శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ఉయ్యూరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : పాలిటెక్నిక్ అంతర్ కళాశాలల 27వ జిల్లాస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో కలువపాముల శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతిభ కనపరచి పలు బహుమతులు సాధించారు. విజయవాడ ప్ర భుత్వ పాలిటెక్నిక్ కళాశాలల బాలురకు, నందిగామ పాలిటెక్నిక్ కళాశాలలో బాలికలకు శుక్ర, శనివారాల్లో రెండురోజుల పాటు జరిగిన గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2024- 2025 బాలికల విభాగం టేబుల్ టె న్నిస్, చెస్‌లో ద్వితీయస్థానం, 400, 800 మీ టర్ల పరుగు పందెంలో ద్వితీయ, తృతీయ స్థానాలు గెలుచు కున్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సూరపనేని వెంకటరమణ, ప్రిన్సిపాల్ జన్ను శివకుమార్, ఏఓ పి. మురళీకృష్ణ అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

హనుమాన్‌జంక్షన్‌రూరల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ నుంచి కృషి, పట్టుదలతో సాధన చేస్తే ఉన్నత శిఖరాలు అదిరోహించవచ్చని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ విద్యార్థులకు సూచించారు. వీరవల్లి హైస్కూల్ హెచ్‌ఎం నిర్మల ఆధ్వక్షతన నేషనల్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి, జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమస్థానం సాధించిన విద్యార్థులకు శనివారం నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన ఆర్నేపల్లి చంద్రికను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎ.కృష్ణారావు, ఎం.రమణగోపాల్, పీడీ లక్ష్మణరావు, విద్యార్థి తండ్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విభవ-2024 పోటీల్లో ఉయ్యూరు విద్యార్థులు

ఉయ్యూరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ పీబీ సిద్ధార్థ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ నిర్వహించిన విభావ-2024 పోటీల్లో ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల ఎంఎస్‌సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విభవ-2024 (రాష్ట్రస్థాయి పీజీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల టెక్నో, కల్చరల్ విద్యార్థుల సమావేశం) లో 39 మంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, ప్రత్యేక అధికారి కె.సత్యనారాయణ అభినందించారు.

తీరని అధికార దాహం!

- వివాదాస్పదమవుతున్న వైసీపీ ఫ్లెక్సీలు

అధికారం కోల్పోయి ఆరు నెలలు అవుతున్నా వైసీపీ నాయకుల తీరు మారలేదు. శనివారం మాజీ సీఎం జగన్ జన్మదినోత్సవం సందర్భంగా ఉప్పలూరులో ఆ పార్టీ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఏర్పాటు చేశారు. వైసీపీ నాయకులకు ఇంకా అధికార దాహం పోయినట్లు లేదంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

- కంకిపాడు



సందడిగా సెయింట్ జోసఫ్ పాఠశాల వార్షికోత్సవం



రెవరెండ్ రోస్‌కి మెమొంటో అందజేస్తున్న కరస్పాండెంట్ టీనా

గన్నవరం, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలం లోని ముస్తాబాద సెయింట్ జోసఫ్స్ స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి వైభవంగా జరిగాయి. తొలుత ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం ప్రొవిన్షియల్ సుపీరియర్ రెవరెండ్ రోస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రమీల పాఠశాల ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా రెవరెండ్ రోస్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించటమే సెయింట్ జోసఫ్స్ స్కూల్ లక్ష్యమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ టీనా, ముస్తాబాద, కొండపావులూరు విచారణ గురువులు జోసఫ్ కాకాడ, సురేష్, సిస్టర్స్ అనిపాల్, బిందు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
© 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
© సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

TOURS & TRAVELS

» కంచి - అరుణాచలం (4 రోజులు) - 5000/-, కేరళ (7 రోజులు) - 11,000/-, ఉడిపి - గోకర్ణ (8 రోజులు) - 14000/-, గోవా (6 రోజులు) - 9000/-, రైలు + బస్సు + భోజనం + హోటల్స్, Swagath Travels, © 81794 10410
AJB- 225676

FLAT FOR SALE

» గొల్లపూడి: Lanco టౌన్ షిప్, ORR & NH కి అనుకుని, సాయి వసుధ అపార్ట్మెంట్‌లో New 2 BHK & 3 BHK (1000 S.ft to 2000 S.ft) Flats అమ్మకం.: 78936 64554
AJB- 4957

» VJA సత్యనారాయణపురం BRTS రోడ్ ఫేస్ సాయి విశ్వనాథ అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్ (SF-3) 2 BHK 900 S.Ft ఫ్లాట్ కారు పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. © 98856 58569
AJB- 225674

» సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నీషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413
AJB-225672

» గొల్లపూడి ఒన్ సెంటర్ పోస్టాఫీసు రోడ్డులో గ్రూప్ హౌస్ ఫస్ట్ ఫ్లోర్, నార్త్ ఫేసింగ్ 2BHK అమ్మబడును. 2వీలర్ పార్కింగ్. 25 లక్షలు మాత్రమే © 96666 94418
AJB- 36

PLOT FOR SALE

» కేసరపల్లి To సావారిగూడెం నందు ఇల్లు కట్టుకోవటానికి అనుకూలంగా ఉన్న Plots కలవు. చ.గ.రూ. 7,500/- సంప్ర: 93469 18356.
AJB- 737

» నున్న, Vikas కాలేజీ రోడ్డులో, జగనన్న కాలనీ వెనుక 10 సెంట్లు ఫామ్ ల్యాండ్ Rs.20 లక్షలకే అమ్మకం. విజయవాడ బస్టాండ్‌కు కేవలం 18 Km పరిధిలో కలదు.: 98486 65559 / 79978 00008
AJB- 5055

» అమరావతి రాజధానికి దగ్గరలో పొన్నెకల్లు వద్ద 40 ఎకరాల CRDA లే-ఔట్ & AIIMS ఎదురు రోడ్డులో గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్‌లు, ఫ్లాట్స్ కలవు. సెల్ : 90522 72828, 83672 82709
AJB - 407

ఫర్నిచర్స్ అమ్మకం

» సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం స్ట్రీట్ ఎదురు, తాశ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. © 99661 09136
AJB - 225670

WANTED

» డేటా ఎంట్రీ ఆపరేటర్ Male / Female-2, డ్యూటీ 8 గం.లు, డెలివరీ బాయ్స్-2, డ్యూటీ 12 గం.లు, కానూరు 100 ఫీట్ రోడ్, న్యూ ఆటోనగర్, సం.81210 19808
AJB- 949

» ఓంసాయి మెగా కేటరర్స్, Coal & Coke వ్యాపారము, మాహానాడు రోడ్డు, విజయవాడలో పార్ట్‌టైమ్‌గా పనిచేయుటకు Tally లో అనుభవం గల లేడి ఎకౌంటెంట్ కావలెను. సెల్: 98480 33854
AJB - 194389

» New 3 bhk, 1800 sqft, ready to occupy, deluxe flats with full wood work and aminities near to mahanadu road, HT line road © 94405 28023.
AJB - 400

» విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, HK సూపర్‌వైజర్, హౌస్ కీపింగ్ బాయ్స్, వెయిటర్స్, ఆకర్షణీయమైన జీతం. సెల్ : 7288885598
AJB - 1109

» అసిస్టెంట్, టెలికాలర్, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ జీవన సేలరీ 10వేలు నుండి 50వేలు వరకు ఆసక్తి గలవారు LIC 'Life Plus' పోలీస్ కాంప్లెక్స్, లక్ష్మీటాకీస్ సెంటర్, మచిలీపట్నం, Cell : 62819 10685, lifeplusmtm@gmail.com
AJB -225311

TO-LET

» VJA, Prasadampadu : Ground floor 3 BHK Rent, Opp. AP SEED CORPORATION, Close to High-way, Behind GPO., Rent 13,000/- PM : 99595 89274
AJB- 4958

» ఒన్‌టౌన్ నందు సింగల్ బెడ్‌రూమ్ ఈస్ట్ ఫేసింగ్ హౌస్ ఇంటికి, Shopకి లేదా గుడౌన్‌కి అద్దెకు కలదు. సంప్రదించుటకు సెల్ నెం.85010 74269
AJB -194386

» Deepthi Rentals, VJAలో ఇళ్ళు, అపార్ట్‌మెంట్స్‌లు, ఆఫీసులు, గెస్ట్‌హౌస్‌లు, గోడౌన్లు అద్దెకు కావాలన్నా - ఇవ్వాలన్నా © 99088 27518 AJB -388

TO-LET COMMERCIAL

» హాస్టల్: 1st & 2nd ఫ్లోర్స్ 12 బెడ్‌రూమ్స్ విత్ ఎటాచ్డ్ బాత్‌రూమ్స్ చుట్టుగుంట VJA BSNL ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అద్దెకు కలదు. © 94905 11849
AJB -225663

» విజయవాడ, కనకదుర్గవారధి నుండి 6km, ప్రకాశం బ్యారేజ్ నుండి 4km, AIIMS హాస్పిటల్ నుండి 3km మంగళగిరి NRI నుండి 4km దూరంలో ఓల్డ్ GNT రోడ్, మెయిన్ రోడ్డు ప్రక్క, 1 ఎకరం స్థలంలో 12,000 sft గోడౌన్ sft రూ.20/- లెక్క అద్దె కొరకు సంప్ర: 92908 05154, 83099 04493.
AJB - 715

స్పోకెన్ ఇంగ్లీష్



» ఫీజు వాపస్ ఇంగ్లీష్, హిందీలో మాట్లాడకపోతే. శ్రీ శ్రీనివాస స్పోకెన్ ఇంగ్లీష్ & హిందీ. తెలుగు, ఇంగ్లీష్, హిందీ రాయడం చదవడం నేర్పబడును: 81254 45445
AJB- 4956

LOANS

» విద్యా సంస్థల అభివృద్ధి కొరకు స్థిరాస్థి హామి (Deposit of Title Deed of Memorandum) పై దీర్ఘకాలిక లోన్ 10 శాతము సాలుసరి చక్ర వడ్డీకి కావలెను. ప్రతినెల వడ్డీ చెల్లించబడును. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవింద వీధి, విద్యాధరపురం, VJA-12. సెల్:89859 17897, 94402 80263
AJB - 225423

PASSPORT MISSING

» I Yaswanth Kumar Mopuri, S/o. Srinivasa Rao Mopuri, Age:30, Resident of door no.1-90/9a, flat no-504, vkr-hycon heights, road no.10, Ambapuram, Vijayawada - 520015, lost my original passport No: T3497492, due to floods in September, if found please report to call: 92912 83199
AJB - 225437

REAL ESTATE

» అతి తక్కువ ధరకు Second Hand Apartments మరియు Open Plots, Remodel Buildings ఇప్పించబడును. (డైరెక్ట్ పార్టీస్ మాత్రమే) సెల్ : 80089 75044
AJB-225675

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి


ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 290/- ప్రతి అదనపు లైనుకు రూ. 40/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మారని తీరుతో మార్పు ఎలా..?

జరిమానా ఎంతైనా విధించండి. మొత్తం చెల్లిస్తాం. హెల్మెట్ మాత్రం అడగొద్దు అన్నట్టుంది విజయవాడలోని ద్విచక్ర వాహనదారుల పరిస్థితి. ట్రాఫిక్ పోలీసుల తీరు కూడా అందుకు తగినట్టుగానే ఉంది. జరిమానా విధిస్తున్నారే కానీ వారిలో మార్పు తీసుకురాలేకపోతున్నారు. ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో సగం మంది హెల్మెట్ లేకపోవడంతోనే ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాల్లో నెలకు సరాసరిన 22 మంది చనిపోతున్నారు. విజయవాడలో 30లక్షల వరకు వాహనాలున్నాయి. అందులో 10లక్షల వరకు ద్విచక్ర వాహనాలున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. వారిలో ఎక్కువ మంది హెల్మెట్ జోలికి వెళ్లడం లేదని తెలుస్తోంది. ప్రతి 100 మందిలో 25-30 మంది మాత్రమే హెల్మెట్ ధరిస్తున్నారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల హెల్మెట్ ధారణను కచ్చితంగా అమలు చేయకపోవడంపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. దీనితో ట్రాఫిక్ పోలీసులు మళ్లీ జూలు విదల్చడం మొదలుపెట్టారు. - ఆంధ్రజ్యోతి, విజయవాడ

- 'హెల్మెట్' అమలుకాకపోవడంపై హైకోర్టు సీరియస్
- జరిమానాలు విధిస్తున్నా మారని వాహనదారులు
- రోడ్డు ప్రమాదాల్లో నెలకు సరాసరి 22 మంది మృతి
- నగరంలో కనిపించని ట్రాఫిక్ ఎడ్యుకేషన్

పోలీసు శాఖలోని అన్ని విభాగాలకు ప్రతి ఏడాది ఒక టార్గెట్ ఉంటుంది. ట్రాఫిక్ విభాగానికి ఈ-చలాన్ విధింపునకు టార్గెట్ పెట్టుకుంటారు. అవి లక్ష్యంతోపాటు లక్షలు దాటుతున్నా మార్పు కనిపించడం లేదు. నగరంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించిన పోలీసులు రూ.100 జరిమానా విధిస్తున్నారు. ఇది కాకుండా ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్నందుకు రూ.1000 జరిమానా విధిస్తున్నారు. మొత్తంగా రూ.1100 జరిమానాను విధిస్తున్నా వాహనదారులు తలపై హెల్మెట్ పెట్టుకునే పరిస్థితి నగరంలో కనిపించడం లేదు. ట్రాఫిక్ పోలీసులు అప్పుడప్పుడు హడావుడి చేస్తారన్న విషయాన్ని వాహనదారులు గమనించారు. ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధించడంతోపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పటిష్టంగా అమలు చేసినప్పుడు వాహనదారుడి తలపై హెల్మెట్ కనిపిస్తుందని రహదారి భద్రతపై పనిచేసే స్వచ్ఛంద సంస్థలు చెబుతున్నాయి.



నిత్య ఉల్లంఘనలు

- సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ వాహనంపై జంక్షన్ దాటడం
- సమీపంలో ఉన్న యూటర్న్ నుంచి వెళ్లడానికి వ్యతిరేక దిశలో వెళ్లడం
- రహదారులపై వేగ పరిమితిని వదిలేసి రాకెట్ మాదిరిగా దూసుకెళ్లడం
- ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను స్టాప్‌లకు పక్కన కాకుండా రహదారికి మధ్యలో నిలుపుదల చేయడం.

స్టాప్ ఉండదు.. జీబ్రా కనిపించదు..

స్టాప్‌లైన్, జీబ్రాలైన్ రహదారులపై కూడళ్ల వద్ద కనిపించాలి. వాటిపై వాహనదారులకు, పాదచారులకు అవగాహన ఉండాలి. అభివృద్ధి చెందిన నగరాల్లో ప్రతి కూడలిలో వాహనాలు ఆగే ప్రదేశంలో ముందుగా జీబ్రాలైన్, వెనుక స్టాప్‌లైన్ ఉంటుంది. గ్రీన్‌సిగ్నల్ ఆరెంజ్‌లోకి మారినప్పుడు వేగాన్ని తగ్గించుకోవాలి. రెడ్‌సిగ్నల్ పడగానే వాహనాలను ఆపుకోవాలి. ఇలా ఆగే వాహనాలు స్టాప్‌లైన్‌ను తాకకూడదు. ఒకవేళ తాకితే ఎదురుగా ఉండే సీసీ కెమెరా ఫొటో క్లిక్‌మనిపిస్తుంది. దాని ప్రకారం ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధిస్తారు. ఇక జీబ్రాలైన్ పూర్తిగా పాదచారులకు సంబంధించినది. కూడలిని ఒక వైపు నుంచి మరో వైపునకు దాటే పాదచారులు దీని మీదుగా నడవాలి. ప్రతి కూడలిలో పాదచారుల అడుగులను నియంత్రించే సిగ్నల్‌ను ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌లో వాహనాలకు సిగ్నల్స్ ఉన్నట్టే పాదచారులకు సిగ్నల్స్ ఉంటాయి. విజయవాడలో పరిస్థితి లేదు. కేవలం వాహనాల రాకపోకలను మాత్రమే సిగ్నల్స్ నియంత్రిస్తున్నాయి. నగరంలో ఏ కూడలి వద్ద స్టాప్‌లైన్, జీబ్రాలైన్ కనిపించవు. రెడ్‌సిగ్నల్ పడినప్పుడు స్టాప్‌లైన్ వెనుక ఆగాల్సిన వాహనదారులు జీబ్రాలైన్ దాటుకుని ముందుకొస్తారు. కొంత మంది సరిగ్గా జీబ్రాలైన్ మీదే ఆగుతారు. వాటి మధ్య నుంచి పాదచారులు దాటుతుంటారు.

కనిపించని 'ఈఈఈ'

ఈఈఈ... ఇంజనీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎడ్యుకేషన్ ట్రాఫిక్ విభాగానికి ఈ మూడు ముఖ్యమైన భాగాలు. దేశంలో మెట్రోపాలిటన్ నగరాల్లో ట్రాఫిక్ ఒక క్రమబద్ధీకరణ ప్రకారం నడుస్తుందంటే ప్రధాన కారణం ఇదే. పొరుగున ఉన్న హైదరాబాద్ నగరంలో 2010 నుంచి ఈఈఈని అమలు చేస్తున్నారు. ఫలితాలు నాలుగైదేళ్ల తర్వాత కనిపించాయి. ప్రస్తుతం ట్రాఫిక్ అవగాహన ఉన్న నగరాల్లో హైదరాబాద్ ఒక స్థానాన్ని సంపాదించుకుంది. అమరావతిలో భాగంగా ఉన్న విజయవాడలో మాత్రం ఈఈఈ ఛాయలు ఎక్కడా లేదు. ఒక ఈ మాత్రమే కనిపిస్తోంది. వారాంతంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మాత్రం నిర్వహిస్తున్నారు. నంబర్లు ప్లేట్, రికార్డులు లేకుండా వాహనాలు నడపడం, ట్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలకు చలాన్లు విధిస్తున్నారు. వీటిని వాహనదారులు పట్టించుకోవడం లేదు. ఇంజనీరింగ్ కొద్ది రోజులుగా నగరంలో కొనసాగుతోంది. పోలీసు కమిషనర్, ట్రాఫిక్ విభాగాధికారులు నగరంలో పర్యటించి ట్రాఫిక్ ఆగిపోతున్న ప్రదేశాలను గుర్తించారు. అక్కడ మార్పులను వీఎంసీ అధికారులకు వివరించి సరిచేయించారు. ఇది కొంత వరకు ఫలితాలను ఇస్తోంది.

తగినంత ఎన్‌ఫోర్స్‌మెంట్ లేదు : వాసు, వీడు (వలంటరీ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఎకానమిక్ డెవలప్‌మెంట్ యూనిట్)

కేరళలోని కొచ్చి, తమిళనాడు చెన్నై, కోయంబత్తూరు, మధురైలో హెల్మెట్ నిబంధన కచ్చితంగా అమలు చేస్తారు. హెల్మెట్ ధరించి చిన్‌స్ట్రాప్ పెట్టుకోకపోయినా జరిమానా విధిస్తారు. అందుకే అక్కడ మరణాల సంఖ్య చాలా తక్కువ. జాతీయ రహదారికి ఎడమ వైపు షోల్డర్ లైన్ ఉంటుంది. అందులోనే వెళ్లాలి. దీన్ని నగరం నుంచి వెళ్లే జాతీయ రహదారిపై ఎవరూ పాటించడం లేదు. ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదు.

ఏం చేయాలి?

- వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడానికి ప్రతి కూడలిలో విస్తృతంగా ప్రచారం జరగాలి. ఉల్లంఘిస్తే జరిమానాలు, శిక్షలు వివరించాలి.
- ఇది పూర్తయ్యాక ట్రాఫిక్ నిబంధనలను ఎప్పటి నుంచి పటిష్టంగా అమలు చేస్తారో తెలపాలి. కూడళ్లలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలి. కొన్ని కూడళ్లలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంలున్నాయి. ప్రకటనలు చేయించాలి.
- పదే పదే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్‌ను కొన్ని రోజులపాటు సస్పెండ్ చేయడమో, రద్దు చేయడమో చేయాలి.
- ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ సమన్వయంతో వ్యవహరించాలి.
- కూడళ్లలో స్టాప్‌లైన్, జీబ్రా లైన్ల వ్యత్యాసాలను వాహనదారులకు తెలపాలి.
- ట్రాఫిక్ సిగ్నల్స్ కచ్చితంగా అనుసరించేలా అవగాహన పెంచాలి.



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో, డిప్యూటీ ఈవో

దుర్గమ్మ సన్నిధిలో సుప్రీంకోర్టు జడ్జి

వన్‌టౌన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో కనకదుర్గమ్మను శనివారం సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు దర్శించుకున్నారు. ఈవో కె.ఎస్.రామారావు, డిప్యూటీ ఈవో రత్నరాజు సాదర స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేయగా ఈవో కేఎస్ రామారావు, డిప్యూటీ ఈవో రత్నరాజు వారికి అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు, పక్కన బైరా రామకోటేశ్వరరావు, రవికృష్ణ, రంగనాథం

మత్తు పదార్థాల కారణంగానే నేరాలు అధికం

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు

విజయవాడ లీగల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మత్తుపదార్థాల కారణంగానే సమాజంలో నేరాలు అధికంగా జరుగుతున్నాయని పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని ఎన్‌ఏసీ సెంటర్‌లో ఉన్న డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కార్యాలయంలో గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల కేసులను ఎలా విచారణ చేయాలి, ఎటువంటి శిక్షలుంటాయనే అంశంపై వర్చువల్‌గా సమావేశం జరిగింది. జిల్లాలోని ఏపీపీలు, పీపీలతో పాటు రాష్ట్రంలోని పలువురు పోలీసు అధికారులు, ఏపీపీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్‌డీపీఎస్ యాక్ట్ 1985 ప్రకారం గంజాయి ఇతర మత్తుపదార్థాలు అమ్మేవారిపైన, సేవించే వారిపైన కేసులు కట్టడం జరుగుతుందన్నారు. ఈగల్ డైరెక్టర్ రవి కృష్ణ, సిస్టార్ సూపరింటెండెంట్ ఎ.రంగనాథం, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

దివి ప్రాంతానికి పదవి మహోన్నతమైన నిర్ణయం



అవనిగడ్డ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తీర సాగునీటి ఇబ్బందులతో సతమతమయ్యే అవనిగడ్డ నియోజకవర్గం వంటి దిగువ ప్రాంతానికి ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పదవి ఇవ్వటం మహోన్నతమైన నిర్ణయమని, ఇది కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చరిత్రలో వినూత్న అధ్యాయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో బుద్ధప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ తాగునీటి సమస్యలు తెలిసిన వారైతేనే తగిన న్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ అవనిగడ్డ నియోజకవర్గానికి ప్రాజెక్టు కమిటీ పదవిని ఇచ్చారన్నారు. పులిగడ్డ ఆక్విడెక్ట్ మరమ్మతులకు త్వరలోనే పనులు మొదలవుతాయన్నారు. రైతు కూలీ సంఘ నేతలుగా, సర్పంచ్‌గా సేవ చేసిన సామాన్య రైతును ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా ఎంపిక చేస్తూ పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకోవటం, సీఎం చంద్రబాబు ఆశీస్సులతో దేవనబోయిన వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక కావటం కూటమి ప్రభుత్వంలో బలహీన వర్గాలకు ఇచ్చే ప్రాధాన్యతకు ఒక ఉదాహరణని అన్నారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు గుడివాక శేషుబాబు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బీసీ నేతలు తిరుపతి శ్రీనివాసరావు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దేవనబోయినను ఘనంగా సత్కరించారు. టీసీ చైర్మన్లు బచ్చు రఘునాథ ప్రసాద్, ఇజ్జినేని శివాజీ, రేపల్లె రవీంద్ర, చుండూరి నాగేశ్వరరావు, కూటమి నేతలు అద్దంకి పాండురంగారావు, తోట రాంబాబు, దేవనబోయిన శ్రీనివాసరావు, జరుగు పోతురాజు పాల్గొన్నారు.

సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: దేవనబోయిన

కృష్ణాడెల్టా పరిధిలోని సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన దేవనబోయిన వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ కృష్ణాడెల్టా ప్రాజెక్టు పరిధిలో చివరి ఆయకట్టు అయిన రామకృష్ణాపురం ప్రాంతానికి చెందిన వ్యక్తిని కావటంతో సాగునీటి సమస్యలపై తనకు అవగాహన ఉందని, ప్రాజెక్టు పరిధిలోని సాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానన్నారు. కోడూరు, నాగాయలంక మండలాల్లో గడిచిన ఐదేళ్లుగా సాగుకు నోచుకోని 5 వేల ఎకరాల ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీటిని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. కాలువ చివరి ప్రాంతానికి చెందిన ఓ సాధారణ రైతు నైన తనకు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు, ఇందుకు సహకరించిన కృష్ణా డెల్టా పరిధిలోని ఎమ్మెల్యేలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామచావిడి కూల్చివేత!

తిరువూరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): చీరాల సెంటర్ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ భవనం (గ్రామచావిడి)ను ఎలాంటి అనుమతి లేకుండానే కూల్చివేశారు. పట్టపగలు రెవెన్యూకి భవనాన్ని పడేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ చావడిని ఎందుకు కూల్చారు? ఎవ్వరు కూల్చమన్నారు? అనేవి బేతాల ప్రశ్నలా మారాయి. 1938 బ్రిటీష కాలంలో పట్టణంలో రెవెన్యూ కార్యాలయం (తహసీల్దార్)తో పాటు, బస్టాండ్ సెంటర్‌లో ప్రధాన రహదారి పక్కనే సుమారు 6 సెంట్ల స్థలంలో గ్రామ చావడి భవనాన్ని నిర్మించారు. ఈ భవనంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో పాటుగా, వీఆర్వోలు (అప్పట్లో కరణాలు) విధులు నిర్వహించేవారు. కాలక్రమంలో ఈ భవనం శిధిలావస్థకు చేరింది. దీంతో దీన్ని ఖాళీ రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది విధులు నిర్వహించేవారు. మధ్యలో కొంతకాలం చావిడిని శుభ్రం చేయించి వీఆర్వోలు వినియోగించుకున్నా, వార్డు సచివాలయం రావడంతో వీఆర్వోలు, ఆయా వార్డు సచివాలయాల్లో తమ విధులు నిర్వహిస్తున్నారు. సమీపంలో రైతుబజార్ ఏర్పాటు చేయడంతో వినియోగదారులు ఈ చావిడిస్థలం నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. నిరుపయోగంగా ఈ స్థలంలో లీజు పద్ధతిలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తులో రెవెన్యూ అధికారులు కార్యాలయం నిర్వహణ, అతిథిగృహం ఏర్పాటుకు 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కొందరు ప్రతిపాదించగా, స్థానిక రెవెన్యూ అధికారులు ప్రతిపాదనలు పంపారు. అనంతరం ప్రధాన రహదారిలో కోట్ల విలువైన రెవెన్యూ స్థలం, అన్యాక్రాంతం అవుతుందని ఆరోపిస్తూ ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చేయగడంతో అధికారులు తిరస్కరించారు. ప్రస్తుతం గ్రామచావిడి ఆవరణలో చిరువ్యాపారులు తమ బండ్లు, ఇతర వాహనాలు పెట్టుకుంటున్నారు. కాగా ఉదయం గ్రామచావిడి భవనాన్ని ఎవరు, ఎందుకు కూల్చివేశారో, రెవెన్యూ అధికారుల అనుమతి ఉందో లేదో తెలియని పరిస్థితి.



గ్రామచావిడి (ప్రభుత్వ కార్యాలయం) కూల్చివేయగా ఖాళీగా కనిపిస్తున్న స్థలం, పడేసిన ఎక్స్‌కవేటర్

కేసు పెడుతున్నాం: కె.లక్ష్మి, తహసీల్దార్

పట్టణంలో గ్రామచావిడి కూల్చివేతపై తహసీల్దార్ కె. లక్ష్మిని వివరణ కోరగా, గ్రామచావిడిని కూల్చివేసేందుకు ఎవరికీ అనుమతి ఇవ్వలేదని, ఈ సంఘటనపై వీఆర్వోతో, పోలీస్ స్టేషన్‌లో కేసు పెడుతున్నట్టు తెలిపారు.



27 నుంచి నగరంలో సౌత్‌జోన్ ఆక్వాటిక్ చాంప్

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గాంధీనగర్ సర్ విజ్జీ వీఎంసీ స్విమ్మింగ్‌పూల్‌లో ఈ నెల 27 నుంచి 29 వరకు 35వ సౌత్‌జోన్ ఆక్వాటిక్ చాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్టు కృష్ణాజిల్లా అమెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. పోటీల ప్రారంభోత్సవానికి రావాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడుకు జిల్లా ఆక్వాటిక్ చైర్మన్ యలమంచిలి వెంకట సురేష్, ఐ రమేష్ ఆహ్వానం అందించి కోరారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 బాలబాలికల విభాగాల్లో మొత్తం కర్నాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి 500 మంది స్విమ్మర్ల బరిలో దిగుతున్నారన్నారు. క్రీడాకారులకు వసతి, ఇతర ఏర్పాట్లు చేసినట్టు రమేష్ వివరించారు.

యోగాసన పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్లు

భువనేశ్వర్‌లో కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28 వరకు జరిగే అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల యోగాసన పురుషుల, మహిళల చాంపియన్‌షిప్‌లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ జట్లను ఎంపిక చేసినట్టు వర్సిటీ స్పోర్ట్సుబోర్డు సెక్రటరీ ఈ త్రిమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి అభినందించారు.

మహిళా జట్టు: జీ శ్రీజ, జీ శ్రావణి, కే హరిణి, ఎస్‌కే కామర్జాహన్, ఎస్‌కే కరిష్మా, వీ సౌందర్య, టీవీ హైందవి.

పురుషుల జట్టు: జీ సాయి కిరణ్, ఎల్ సాయికృష్ణ, వై గోపీకృష్ణ, షిబినాథ్ పాల్, పీ ముకేష్, టీ లవన్న, పీ నవీన్

స్వల్ప కాలిక వ్యవధి కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

భారతీనగర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే స్వల్ప కాలిక వ్యవధి కోర్సుల శిక్షణకు ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విజయసారథి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, ఆపై అర్హత కలిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ (డిజిటల్ మార్కెటింగ్)కోర్సులకు 3 నెలల పాటు శిక్షణ ఉంటుందని, ఎంపికైన అభ్యర్థులకు నూతన సాంకేతికతతో కూడిన పరిజ్ఞానంతో ప్రత్యేక శిక్షణ కల్పిస్తామన్నారు. కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు. ఆసక్తి గల యువత ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9347779032, 8008742842 ఫోన్‌నెంబర్లకు సంప్రదించాలని వారు తెలిపారు.

కోర్టు స్టే ఉన్నా రైతుల భూముల్లో తవ్వకాలు


- వ్యతిరేకించిన రైతులు, తిరిగి గోతులు పూడ్చివేత

విజయవాడ రూరల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ బైపాస్ పనుల్లో భాగంగా హైటెన్షన్ విద్యుత్ స్తంభాల మార్పిడి విషయంలో హైకోర్టు స్టే ఇచ్చినా మెఘా సంస్థ బేఖాతరు చేసింది. రైతులకు తెలియకుండా గురు, శుక్రవారాల్లో వారి పొలాల్లో తవ్వకాలు జరపి నిర్మాణ పనులు చేపట్టడాన్ని శనివారం రైతులు గుర్తించారు. సంస్థ చర్యలపై కొత్తపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైతుల ఆందోళనతో వెనక్కి తగ్గిన సంస్థ పనులను నిలిపివేసి తవ్విన గోతులను పూడ్చివేసింది. వివరాల్లోకి వెళితే కొంతకాలంగా రూరల్ మండలంలోని పలు గ్రామాల పరిధిలో రైతుల అనుమతులు లేకుండా మెఘా సంస్థ వారి పొలాల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం తవ్వకాలు జరుపుతున్న నేపథ్యంలో రైతులు వరుస ఆందోళనలకు దిగిన విషయం తెలిసిందే. దీనిపై గత నెల 24న రైతులు హైకోర్టును ఆశ్రయించగా కోర్టు పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అనంతరం రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి భూములు కోల్పోతున్నామని తెలియజేయగా ఆయన స్వయంగా ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కూడిన కమిటీని వేశారు. అయినా సంస్థ వెనక్కి తగ్గకుండా రెండు రోజులుగా పొలాల్లో తవ్వకాలు చేపట్టి కాంక్రీట్ పనులు చేస్తోంది. దీనిపై రైతులు మరో మారు ఆందోళన వ్యక్తం చేస్తూ కొత్తపేట సీఐ కొండలరావుకు ఫిర్యాదు చేశారు. అలాగే రైతులు తవ్వకాలు జరిపిన ప్రాంతానికి వెళ్లి గోతులను పూడ్చాలని డిమాండ్ చేయడంతో వెనక్కితగ్గిన సంస్థ సిబ్బంది తవ్వినగోతులను పూడ్చివేశారు.



కోర్టు స్టే ఉన్నా తవ్వకాలు జరిపిన మెఘా సంస్థ

ఘనంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 18వ వార్షికోత్సవం



నవదుర్గ నృత్యాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

ప్రసాదంపాడు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): గొప్ప సమాజాన్ని తయారు చేయాలంటే పిల్లలకు నైతిక విలువలు నేర్పాలని ఎంత పీఎంఏ డైరెక్టర్ నంబూరి తేజ్ భరత్ అన్నారు. శనివారం నిడమానూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 18వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. గౌరవ అతిథిగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత హాజరై 10, 12వ తరగతుల్లో ప్రథమ స్థానాన్ని సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. నవదుర్గ, అయ్యప్ప స్వామి నృత్య రూపక ప్రదర్శనలతోపాటు జానపదాలు, దేశ, విదేశీ నృత్యాలతో విద్యార్థులు అలరించారు. అనంతరం తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రతి మనిషి ఓపిక, విశ్వాసం, నమ్మకం వంటి లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఎస్ భువనేశ్వరన్ వార్షిక నివేదికను సమర్పించారు. 2024-25 ఉత్తమ విద్యార్థిగా 12వ తరగతి చదువుతున్న తబిత శీలం, 2023-24లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ పి.సునంద బహుమతులు అందజేశారు. సీబీఎస్ఈ రీజనల్ ఆఫీసర్ సువేందు శేఖర్ దాస్, డైరెక్టర్స్ పరిమి చంద్, కడియాల ప్రవీణ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంజయ్ భాటియా, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




మాదిగలు పారిశ్రామికంగా ఎదగాలి

- 29న జంక్షన్‌లో ప్రపంచ మాదిగ దినోత్సవం, పారిశ్రామిక సదస్సు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మాదిగలు పారిశ్రామికంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇంటర్నేషనల్ మాదిగ చాంబర్ అండ్ ట్రేడ్ ఇండస్ట్రీ వ్యవస్థాపక అధ్యక్షుడు గెడ్డం బాపిరాజు తెలిపారు. ఈ నెల 29న హనుమాన్‌జంక్షన్‌లో ఇంటలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగాస్, ఇంటర్నేషనల్ మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో 7వ ప్రపంచ మాదిగ దినోత్సవంతో పాటు మాదిగల పారిశ్రామిక అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. అవగాహన సదస్సు, మాదిగ దినోత్సవం వాల్ పోస్టర్, కరపత్రాలను శనివారం స్థానిక విజయవాడ రోడ్డులో ఎస్‌ఆర్ కన్వెన్షన్‌లో సన్నాహక కార్యక్రమంలో బాపిరాజు ఆవిష్కరించారు. సదస్సుకు దేశం నలుమూలల నుంచి మాదిగ మేధావులు, రాజకీయ ప్రముఖులు, హాజరవుతున్నట్టు తెలిపారు. అలాగే దాదాపు 2వేల మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. సదస్సుకు జంక్షన్‌లో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆహ్వాన కమిటీ సభ్యులు మట్టా విద్యార్థి, మట్టా వరసాయి ప్రసాద్, జాన్‌ముడి, కోలవెంటి గాంధీ, బొకినాల సాంబశివరావు, గండేపూడి నితీష్‌కుమార్, కొమ్మన కవిత, పచ్చిగళ్ల నాగేశ్వరరావు, కాటూరి విజయభాస్కర్ పాల్గొన్నారు.

మహిళా శక్తి, సాధికారతకు సాక్ష్యం బ్రాహ్మణి



కేక్ కట్‌చేస్తున్న టీడీపీ నేతలు

వన్‌టౌన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మహిళా శక్తికి, సాధికారతకు నిలువెత్తు సాక్ష్యం నారా బ్రాహ్మణి అని, పుట్టినిల్లు నందమూరి, మెట్టినిల్లు నారా కుటుంబాల ప్రతిష్టలను బ్రాహ్మణి ఇనుమడింపజేస్తోందని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలను కృష్ణాజిల్లా టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సెల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ తరఫున బ్రాహ్మణికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ యువ వ్యాపారవేత్తగా ఆమె దేశం అంతటా హెరిటేజ్ సంస్థను విస్తరిస్తూ, వ్యాపార రంగంలో సత్తాను చాటుతూ దేశ విదేశాల్లో నందమూరి, నారా కుటుంబాల పేరును నిలబెడుతున్నారన్నారు. జోన్-1 కో-ఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు, జోన్-5 కో-ఆర్డినేటర్ నరసింహులు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సింగం వెంకన్న, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పెరేపి ఈశ్వర్, గుర్రం నూకరాజు, గొల్లంగి ఆనంద్‌బాబు, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మరక శ్రీనివాస్ యాదవ్, విశాఖపట్నం జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిన విజయ్ కుమార్, ఉపాధి హామీ మండలి మాజీ సభ్యుడు పోతుగంటి పిరయ్య, ఎన్టీఆర్ జిల్లా గౌడ సాధికారి కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, రాష్ట్ర బీసీ సెల్ నేతలు కత్తుల మణికంఠ, వల్లూరు కిరణ్, తిరుపతి గౌడ్, యార్లగడ్డ రమేష్, మన్నెం పోతురాజు పాల్గొన్నారు.



ఎన్టీటీపీఎస్ సీఈ నాగరాజు సత్కరిస్తున్న అసోసియేషన్ నేతలు

ఎన్టీటీపీఎస్ చరిత్రలో ఆల్‌టైమ్ రికార్డు ఉత్పత్తి

- సీఈని సన్మానించిన ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్

ఇబ్రహీంపట్నం, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎన్టీటీపీఎస్ చరిత్రలోనే గతంలో వచ్చిన 50.17 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని అధిగమించి ఈనెల 18న 50.47, 19న 50.66, 20న 51.14 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని సాధించి ఆల్‌టైమ్ రికార్డు సాధించినందుకు ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కోశాధికారి తానికొండ మణిబాబు ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్ నాగరాజును శనివారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర నేత సత్య ప్రసాద్ మాట్లాడుతూ అపార అనుభవం కలిగిన సీఈ వల్లే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఉద్యోగులందరూ కష్టపడి పనిచేసి మరింత ఉత్పత్తి సాధించాలన్నారు. ఎస్ఈ పటేటి ప్రసాద్, డీఈలు ఈశ్వరయ్య, గోపి కృష్ణ, పాపారావు, ఏడీ జ్ఞానేశ్వరరావు, కొత్తపల్లి వెంకట రమణ పాల్గొన్నారు.



కేబుల్ ఆపరేటర్‌లతో మాట్లాడుతున్న ఫైబర్‌నెట్ చైర్మన్ జీవీ రెడ్డి

కేబుల్ ఆపరేటర్‌ల సమస్యలు పరిష్కరిస్తాం

- ఫైబర్‌నెట్ చైర్మన్ వెంకట్ రెడ్డి

గన్నవరం, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఏపీ ఫైబర్‌నెట్ కేబుల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరిస్తామని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. స్థానిక రోటరీ క్లబ్ ఆడిటోరియంలో కేబుల్ ఆపరేటర్ల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షలు కనెక్షన్‌లుండేవని ఇప్పుడు 5 లక్షలకు పడిపోవడానికి గత ప్రభుత్వమే కారణమన్నారు.

ఏపీ రోలర్ స్కేటర్లకు పతకాల పంట

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు, మైసూరు, కోయంబత్తూర్ నగరాల్లో జరిగిన 62వ జాతీయ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు పతకాల పంట పండించారు. ఈ పోటీల్లో 371 మంది స్కేటర్లు వివిధ కేటగిరుల్లో పాల్గొనగా 168 పతకాలను వశం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్కేటర్లు ఇంత స్థాయిలో పతకాలను సాధించడంపై ఏపీ రోలర్‌స్కేటింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి థామసయ్య, అధ్యక్షుడు జే సుధాకర్ రెడ్డి, కోచ్‌లు వరుణ్‌కృష్ణ, దిలీప్ క్రీడాకారులను అభినందించారు. అత్యధికంగా ఆర్టిస్టిక్‌లో 25 స్వర్ణాలు, 30 రజతాలు, కాంస్యాలు 21 పతకాలను, స్పీడ్‌లో 4, అదర్ గేమ్స్‌లో 4, హాకీ టీమ్‌లో 1, ఆర్టిస్టిక్ ఈవెంట్‌లో 9 స్వర్ణాలను క్రీడాకారులు సాధించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	99, 107, 118
చికెన్ విత్ స్కిన్	190
చికెన్ స్కిన్‌లెస్	200



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.580

మంత్రి కొల్లుకు ఎమ్మెల్యే వెనిగండ్ల పరామర్శ

గుడివాడ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మంత్రి కొల్లు రవీంద్రను శనివారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరామర్శించారు. మచిలీపట్నంలోని మంత్రి రవీంద్ర స్వగృహంలో నిర్వహించిన సోదరుడు వెంకటరమణ దశ దిన కర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాము హాజరయ్యారు. వెంకట రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొల్లు రవీంద్ర, వెంకట రమణ కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. శ్రీసాయి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి కోటి తదితరుల కూడా మంత్రి కొల్లు రవీంద్రను పరామర్శించారు. రామదేను వేణుబాబు, అల్లూరి వేణుగోపాలరావు పాల్గొన్నారు.



ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

విద్యార్థి జీవితం ప్రత్యేకం

అల్యూమినీ మీట్-2024లో ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కళాశాలలు అందరికీ జీవితాలను ఇస్తాయని, విద్యార్థి జీవితం ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైనదని, మరువలేనిదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుంటూరు జిల్లా చోడవరంలోని ఆర్ వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన అల్యూమినీ మీట్-2024లో ఆయన పాల్గొన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులుగా ఎమ్మెల్యే వెనిగండ్ల, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలోకి అడుగిడగానే తన విద్యార్థి జీవితం గుర్తుకు వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్యే అనే సంగతి మరచిపోయానన్నారు. కళాశాలతో ఉన్న అనుబంధం, సాటి విద్యార్థులతో ఆప్యాయతలను గుర్తు చేసుకున్నారు. నేటి యువతరం అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక సిస్టంను అందుబాటులోకి తీసుకువస్తున్నారన్నారు. అల్యూమినీ మీట్‌లో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల అన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పామర్రు, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గపరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది పేద కుటుంబాలకు వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.27.98 లక్షల చెక్కులను శనివారం రాత్రి ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా తన కార్యాలయంలో బాధితులకు అందజేశారు. టీడీపీ నేతలు కొసరాజు వెంకటేశ్వరరావు, వల్లభనేని వెంకటరత్నం, నూతక్కి పిచ్చేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు అరవింద్ తదితర్లు పాల్గొన్నారు.

భూ సమస్యల సత్వర పరిష్కారం

కూచిపూడి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మొవ్వ మండల ప్రత్యేకాధికారి విజయవర్ధనరావు తెలిపారు. కోసూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకుని గ్రామస్థులు, రైతులు లబ్ధిపొందాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలు దాఖలయ్యాయి. తహసీల్దార్ మస్తాన్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ జగన్మోహనరావు, మండల సర్వేయర్ ఏ.కిషోర్ బాబు, ఆర్ఐ విజయదుర్గ, వీఆర్వో నవీన్ రెడ్డి, సచివాలయ సర్వేయర్ ఇమ్రాన్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు దేవినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కోసూరులో అర్జీలు అందిస్తున్న గ్రామస్థులు



గంగాధరపురంలో అర్జీలు స్వీకరిస్తున్న రామకోటేశ్వరరావు

గంగాధరపురంలో రెండు అర్జీలు

గుడివాడ రూరల్ : గంగాధరపురంలో శనివారం తహసీల్దార్ రామకోటేశ్వరరావు అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఆయన మాట్లాడుతూ రెండు దరఖాస్తులు వచ్చాయని, వెంటనే పరిష్కరించటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్ఐ నాగబాబు, వీఆర్వోలు, గంగాధరపురం రైతులు పాల్గొన్నారు.

వేల్పూరు సదస్సులో ఏడు అర్జీలు

పమిడిముక్కల : వేల్పూరులో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మండల నోడల్ అధికారి ఎం ఫణిధూర్జటి పాల్గొని ప్రజల నుంచి భూమి, వివిధ సమస్యలకు సంబంధించి ఏడు అర్జీలు స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్ కె. జోబాబు, ఏసుపాదం, సర్పంచ్ ఆర్. దిలీప్‌కుమార్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఇరుముడి కట్టించుకుంటున్న భవానీలు

బెజవాడకు తరలిన భవానీలు

పామర్రు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీగంగానమ్మ తల్లి దేవస్థానంలో 41 రోజుల దీక్ష స్వీకరించిన దీక్షాపరులు ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మకు తమ మొక్కులు చెల్లించేందుకు శనివారం గురుభవానీలు మామిళ్ళపల్లి రామకృష్ణ, పామర్తి మల్లేశ్వరరావు చేత ఇరుముడులు కట్టించుకున్నారు. దాదాపు 41 మంది భవానీ దీక్షాపరులు బయలుదేరారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఇరుముడులు ధరించి పురవీధుల వెంట ఊరేగింపుగా ఇంద్రకీలాద్రికి పయనమయ్యారు. దీక్షాపరులకు వీడ్కోలు పలికేందుకు బంధువులు రావడంతో పురవీధులు కిటకిటలాడాయి.



సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఏఎన్ఎం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



హోలీ స్పిరిట్ సెమీక్రిస్మస్ వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

గుడివాడ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : స్థానిక వీకేఆర్ అండ్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎల్ఈఎఫ్ జొన్నపాడు పాస్టర్ డా.ఫ్రాన్సిస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. బాలురు క్రిస్మస్-ట్రీని అలంకరించగా, బాలికలు క్రీస్తు జననం, మహిమకు సంబంధించిన కీర్తనలు ఆలపించారు. శాంతాక్లాజ్ వేషధారణలో ఉన్న విద్యార్థులు క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, అకడమిక్ డైరెక్టర్ బి.కల్యాణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.ఎ.హెచ్.వి ప్రసాదరావు, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, దైవసేవకులు పాల్గొన్నారు. చౌదరిపేటలోని శిరీష ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించే శిరీష రిహాబిలిటేషన్ సెంటర్‌లో మానసిక దివ్యాంగ పిల్లల మధ్య సామాజికవేత్త మాచర్ల రామకృష్ణ(ఆర్కే)ని కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు.

ఏఎన్ఎం హైస్కూల్లో...

పామర్రు: స్థానిక ఏఎన్ఎం ఇంగ్లీషుమీడియం హైస్కూల్లో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి పంచారు. క్రీస్తు మత బోధకుడు రఘునంద్ క్రీస్తు జననాన్ని వివరించారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, క్రిస్మస్‌తాత వేషధారణలు ఆకర్షించాయి. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శామ్యూల్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని కొండిపర్రు శివారు డీపీ గూడెంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా, జనసేన ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్‌లు హాజరయ్యారు.

హోలీ స్పిరిట్ పాఠశాలలో...

కూచిపూడి : మొవ్వ హోలీ స్పిరిట్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఫాదర్ జాకబ్ ప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ ఫిలోమినా జేమ్స్, ప్రిన్సిపాల్ హెలెన్ గ్లాడిస్, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగలూరులో ...

గుడ్లవల్లేరు: అంగలూరులో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. క్యాండిల్ లైట్ సర్వీస్ చేసి, పేదలకు వస్త్రదానం చేశారు. కేక్ కట్ చేశారు. ధనకోటేశ్వరరావు, లక్ష్మి, నరసింహరాజు, లీల, త్రిపురనేని కృష్ణ కిషోర్, నాగేంద్రం పాల్గొన్నారు.



సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్‌చైర్మన్‌గా ఎన్నికైన వల్లూరిపల్లి గణేష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా, జనసేన ఇన్‌చార్జి నరేష్

రైతులకు ఉత్తమ సేవలందించాలి

పామర్రు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం హయంలో నిర్లక్ష్యానికి గురైన ఇరిగేషన్, డ్రెయినేజీలు మెరుగుపరచి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల ఆశయ సాధనలో భాగస్వాములు కావాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాల చైర్మన్లు, వైస్ చైర్మన్లదేనని పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా తెలిపారు.

స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం కృష్ణాడెల్టా సాగునీటి ప్రాజెక్టు వైస్‌చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన వల్లూరిపల్లి గణేష్, పామర్రు డీసీగా ఎన్నికైన కొసరాజు వెంకటేశ్వరరావులను జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్‌తో కలిసి దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయ సాధన మేరకు నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాల చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గ్రామాల్లో రైతులపట్ల వివక్షతలేని రీతీలో ఉత్తమ సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. టీడీపీ నేతలు వీరంకివెంకటేశ్వరరావు, అల్లంశెట్టి అంజిబాబు, చక్రాలరాజు, గొట్టపు రమేష్, దాలిపర్తి ప్రసాద్ పాల్గొన్నారు.



అమిత్ షా వ్యాఖ్యలకు కేవీపీఎస్ నిరసన

గుడివాడ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : భారతరత్న డా.బి.ఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో శనివారం కులవివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, ప్రముఖ న్యాయవాది వీరాబత్తిన సుధాకర్‌లు మాట్లాడుతూ అమిత్‌షా తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి.రజిని, వివిధ కార్మిక సంఘాల నాయకులు ఆర్‌సీపీ రెడ్డి, ఆర్.కొండ, సుబ్బారావు, సాంబశివరావు, సాహితీ స్రవంతి పట్టణ కన్వీనర్ లంకా సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



మహిళా న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొన్న న్యాయాధికారులు

మహిళా సంరక్షణ చట్టాలపై అవగాహన

గుడ్లవల్లేరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న అనేక అణిచివేత చర్యలు వాటిని అధిగమించేందుకు ఉన్న సంరక్షణ చట్టాలను జడ్జీలు, సీనియర్ మహిళా న్యాయవాదులు వివరించారు. కార్యక్రమంలో 11వ అదనపు సివిల్ జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్.వాసుదేవరావు, సీనియర్ మహిళా న్యాయవాదులు కమలాంమృతం, సీహెచ్ ప్రమీల, ఎం లక్ష్మి, సంధానకర్త మహమద్ రఫీ, గుడ్లవల్లేరు ఎంపీడీవో టి.విజయసారథి, తహసీల్దార్ లోకరాజు, సబ్ ఇన్‌స్పెర్ ఎస్.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

గుడివాడ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : విశ్రాంత ఉపాధ్యాయుడు బండి గోవర్ధనరావు తన తండ్రి బండి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం 250 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందించడం అభినందనీయమని ఎస్సై చంటిబాబు అన్నారు. ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గోవర్ధనరావు ఆధ్వర్యంలో మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. న్యాయవాది రాజేంద్రప్రసాద్, రావూరి కోటేశ్వరరావు, వంగా ఆనంద్, కె.మహేష్, కె.భాగ్యరావు, ఆర్.రాజు, సీహెచ్ జోషి, రమణ, ప్రధానోపాధ్యాయురాలునరసమాంబ పాల్గొన్నారు.

భవానీల సేవలో ఆర్యవైశ్య సంఘం

గుడివాడ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కాలినడకన విజయవాడ వెళుతున్న భవానీలకు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ అందజేశారు. సంఘం అధ్యక్షుడు బెజవాడ బాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రవికిరణ్, ఉపాధ్యక్షుడు బూరగడ్డ వెంకటేష్, కార్యవర్గ సభ్యులు దేశు కళ్యాణ్, కోనేటి వెంకటేష్ పాల్గొన్నారు. నాగవరప్పాడులోని శ్రీకనక దుర్గ అమ్మవారి దేవస్థానంలో గురుస్వాముల నేతృత్వంలో 59మంది భవానీ లు శనివారం ఇంద్రకీలాద్రికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. 500 మంది భక్తులకు, దీక్షాపరులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

పామర్రులో జగన్మోహన్‌రెడ్డి జన్మదినం



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్

పామర్రు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. అనిల్ కేక్ కట్ చేసి నేతలకు, కార్యకర్తలకు పంచారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, ఇతర ఎంపీటీసీ సభ్యుల ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు 800 డిక్షనరీలు, పెన్నులు పంపిణీ చేశారు. ఎలకుర్రు కేడీబీ ట్రస్టు పాఠశాల విద్యార్థులకు భోజనాలందించారు.

వృద్ధులకు వస్త్రాల పంపిణీ

గుడివాడ : బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలో శనివారం వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు నూతన వస్త్రాలను అందజేశారు. వృద్ధులకు భోజన వసతి కల్పించారు. నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, నాయకులు మండలి హనుమంతరావు, నారాయణరెడ్డి, సైమన్, అంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

TOURS & TRAVELS

కంచి - అరుణాచలం (4 రోజులు) - 5000/-, కేరళ (7 రోజులు) - 11,000/-, ఉడిపి - గోకర్ణ (8 రోజులు) - 14000/-, గోవా (6 రోజులు) - 9000/-, రైలు + బస్సు + భోజనం + హోటల్స్, Swagath Travels, ✆ 81794 10410
AJB- 225676

FLAT FOR SALE

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, సిద్ధిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నిషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413
AJB-225672

PLOT FOR SALE

అమరావతి రాజధానికి దగ్గరలో పొన్నెకల్లు వద్ద 40 ఎకరాల CRDA లే-ఔట్ & AIIMS ఎదురు రోడ్డులో గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్‌లు, ఫ్లాట్స్ కలవు. సెల్ : 90522 72828, 83672 82709
AJB - 407

WANTED

ఓంసాయి మెగా కేటరర్స్, Coal & Coke వ్యాపారము, మహానాడు రోడ్డు, విజయవాడలో పార్ట్‌టైమ్‌గా పనిచేయుటకు Tally లో అనుభవం గల లేడీ ఎకౌంటెంట్ కావలెను. సెల్: 98480 33854
AJB - 194389

అసిస్టెంట్, టెలికాలర్, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎక్జిక్యూటివ్స్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ కనీస సేలరీ 10వేలు నుండి 50వేలు వరకు ఆసక్తి గలవారు LIC 'Life Plus' పోలీస్ కాంప్లెక్స్, లక్ష్మీటాకీస్ సెంటర్, మచిలీపట్నం, Cell : 62819 10685, lifeplusmtm@gmail.com
AJB -225311

TO-LET

ఒన్‌టౌన్ నందు సింగిల్ బెడ్‌రూమ్ ఈస్ట్ ఫేసింగ్ హౌస్ ఇంటికి, Shopకి లేదా గుడౌన్‌కి అద్దెకు కలదు. సంప్రదించుటకు సెల్ నెం.85010 74269
AJB -194386

TO-LET COMMERCIAL

హాస్టల్: 1st & 2nd ఫ్లోర్స్ 12 బెడ్‌రూమ్స్ విత్ ఎటాచ్డ్ బాత్‌రూమ్స్ చుట్టుగుంట VJA BSNL ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అద్దెకు కలదు. ✆ 94905 11849
AJB -225663

ఫర్నిచర్స్ అమ్మకం

సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ బలాపురం స్టార్ట్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136
AJB - 225670

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, బట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి


ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

శ్రద్ధాంజలి



ఎప్పుడు నవ్వుతూ ఉండే మీ రూపం
అనురాగం, ఆప్యాయత మంచితనానికి
మారుపేరుగా నిలిచిన మీ నిష్క్రమణ
మాకు తీరనిలోటు
మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడూ
మెదులుతూనే వుంటాయి..
మీ పవిత్ర ఆత్మకు సద్గతులు ప్రాప్తించాలని
ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ...
శోక తప్త హృదయములతో...

కీ౹౹శే౹౹ గుత్తా కాశీ వెంకటసుబ్బారావు గారు
జననం: 05-10-1961 మరణం: 11-12-2024

భార్య: గుత్తా మాధురి
కుమార్తె - అల్లుడు : గుత్తా శ్రీసత్య - మలినేని గోపిచంద్
మనుమడు : సాత్విక్ చంద్
అన్న - వదిన : గుత్తా వెంకటేశ్వరరావు - కృష్ణ ప్రియ
అక్క - బావ : పద్మ (లేటు) - కోగంటి శ్రీనాథ్
తోడళ్ళుల్లు : కోనేరు బాబురావు - ధనకోటేశ్వరమ్మ
చింతమనేని కమలాకరరావు - చింతమనేని వాణి
బావమరిది : దండమూడి వెంకట వరప్రసాద్ - శ్రీ కాంతి
మరియు కుటుంబ సభ్యులు

పెదకార్యం : 23-12-2024 సోమవారం ఏలూరులోని వీరమాచినేని వెంకటనారాయణ భవన్ అశోక్ నగర్, (ఆయుష్ హాస్పటల్ Opp) నందు జరుపబడును.


బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	99, 107, 118
చికెన్ విత్ స్కిన్	190
చికెన్ స్కిన్‌లెస్	200

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.580



సీఎం చంద్రబాబును కలిసిన కనపర్తి

అవనిగడ్డ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై నివేదిక సమర్పించారు. అవనిగడ్డ టీడీపీ కంచుకోట అని, పార్టీ అధికారంలో లేనప్పుడు ఎవరైతే కష్టపడ్డారో వారందరినీ గుర్తించి తప్పకుండా తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, పీఏసీఎస్‌లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం అంకిత భావంతో పని చేసిన వారికి ప్రాధాన్యమివ్వాలని ఆదేశించినట్లు కనపర్తి తెలిపారు.



శిడిబండి ఊరేగింపులో జడ్పీ పూర్వ విద్యార్థుల సందడి

వైభవంగా పైడమ్మ జాతర

● అమ్మవారి సేవలో బూరగడ్డ వేదవ్యాస్



పైడమ్మను దర్శించుకుంటున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్

పెడన, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ శనివారం పైడమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో టి.వి.వి. మోహనరావు, వ్యవస్థాపక ధర్మకర్త తోట రామారావులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు. భట్ల జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1975-76వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శిడిబండి కట్టి అంగరంగ వైభవంగా ఊరేగించారు. పూర్వ విద్యార్థులు చందన నారాయణరావు, బొడ్డు రామ్మూర్తి, మల్లంపల్లి శ్రీనివాసరావు, సిద్ధినేని భాస్కరరావు, పేరిశెట్టి టికేశ్వరి, యర్రా భాస్కరరావు, త్రిపుర సుందరి, శివకుమార్ తదితరులు సంప్రదాయ దుస్తులు ధరించి శిడిబండి ఊరేగింపు ఉత్సవంలో పాల్గొని సందడి చేశారు. పైడమ్మ జాతర ఉత్సవాలు శనివారం ఎనిమిదో రోజుకు చేరాయి. ఈవో మోహనరావు, వ్యవస్థాపక ధర్మకర్త రామారావులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డు ఆనందరావు, పత్తిపాటి జయకృష్ణ, కోమట్ల సాంబశివరావు, మల్లంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల సత్వర పరిష్కారం



కొంకేపూడి రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాగిత



ఎస్.ఎన్.గొల్లపాలెం రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న డీటీ కల్పన

పెడన రూరల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : భూసమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. కొంకేపూడి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయమే జీవనంగా కొనసాగిస్తున్న రైతులు భూసమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులను ఉపయోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్యాయాలు, అక్రమాలకు తావులేదన్నారు. సర్వే, 22ఏ, కుల ధ్రువీకరణ పత్రాల కోసం 16 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ కె.అనిల్‌కుమార్ తెలిపారు. జడ్పీటీసీ సభ్యు డు అర్జా నగేష్, శలపాటిప్రసాద్, శీరం ప్రసాద్, సర్వేయర్ దాస్, ఆర్ఐ విజయలక్ష్మి కూటమి నాయకులు, పాల్గొన్నారు. **మచిలీపట్నం టౌన్ :** రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడుతున్నాయని మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. బందరు మండలం ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామంలో శనివారం రైతు సదస్సు జరిగింది. డీటీ కల్పన రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, పట్టాదారు పాసు పుస్తకాలు, సర్వే నెంబర్లలో తప్పులు దొర్లాయని, వాటిని సరి చేయాలన్నారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు సురేష్, నాయకులు కొనకళ్ల మధు, గణేష్, వీరంకి మునీశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పూడికతీత చేపట్టండి

మోపిదేవి : జాతీయ రహదారి వెంబడి ప్రజాశక్తి నగర్ కాలనీ నుంచి మోపిదేవి వార్పు వరకు ఆక్రమణలకు గురై పూడుకుపోయిన డ్రైనేజీ పూడికతీత తీయించాలని రైతులు తహసీల్దార్ ఎం.శ్రీవిద్యకు విజ్ఞప్తి చేశారు. రావివారిపాలెం సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సులో ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా డ్రైనేజీ పూడ్చివేయటంతో తరచూ సంభవించే ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలకు వందలాది ఎకరాల పంట నష్టపోవాల్సి వస్తుందని రైతులు బొందలపాటి వెంకటేశ్వర ప్రసాద్, రావి ప్రసాద్ తదితరులు తహసీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. సదస్సులో భాగంగా గ్రామంలోని 22 మంది రైతుల నుంచి అర్జీలను అధికారులు స్వీకరించారు. గ్రామ సర్పంచ్ నందిగం మేరి, దేవదాయ శాఖ పర్యవేక్షకురాలు జె.ప్రవీణ, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, వీఆర్వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

వేకనూరులో 62 అర్జీలు

అవనిగడ్డ రూరల్ : వేకనూరులో సర్పంచ్ తుంగల శ్రీలక్ష్మి అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ముడా డిప్యూటీ కలెక్టర్ పద్మావతి మాట్లాడుతూ రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం 62 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఆర్ఐ బాలాజీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చల్లపల్లి : యార్లగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి, డిప్యూటీ సీ ఈవో ఆర్‌సి.అనంతకుమార్, ఇన్‌ఛార్జి డీటీ శ్రీలత, వీఆర్వో అమలేశ్వరరావు, కార్యదర్శి పిట్టి రాంబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచీ మూడు అర్జీలు వచ్చాయి. **గూడూరు :** మండల పరిధిలోని కోకనారాయణపాలెం, నారికేడలపాలెం గ్రామాల్లో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి, డీసీ ఛైర్మన్ పోతన స్వామి, సర్పంచ్ బండి అంజలి, నీటి సంఘం అధ్యక్షుడు దాసరి ఉమాసాయిరామ్, భిక్షాలరావు, మాజీ సర్పంచ్ పుప్పాల సురేష్, ఎస్ఏ బేగ్, నాగేశ్వరరావు, ఆర్ఐ రాధ, సర్వేయర్ మురళి, వీఆర్వో పి. కాకుళేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.



కోడూరులో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



చల్లపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం, దళిత సంఘాల నాయకులు

అమిత్ షా వ్యాఖ్యలపై దళిత సంఘాల ఆగ్రహం

కోడూరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై పార్లమెంట్‌లో హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ శనివారం కోడూరు ప్రధాన సెంటర్‌లో దళిత సంఘాల నేతలు అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజ్యాంగ పదవిలో కొనసాగుతూ ఇలాంటి వ్యాఖ్యలు చేసినందుకు అమిత్‌షాను హోం మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దళిత సంఘ నేతలు పాలపర్తి మోహన్ రావు, మద్దాల బాలయ్య, గుంటూరు గిరి తదితరులు పాల్గొన్నారు.

గణపేశ్వరంలో నిరసన

నాగాయలంక : అంబేడ్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఎస్సీ సంఘం నేతలు శనివారం ఖండించారు. గణపేశ్వరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎస్సీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

చల్లపల్లిలో నిరసన

చల్లపల్లి : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలనీ, మంత్రి పదవికి రాజీనామా చేయాలని సీపీఎం, దళితసంఘాల నేతలు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాతపై అహంకారపూరిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా పై చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, సీపీఎం నేతలు బండారు కోటేశ్వరరావు, బళ్ల వెంకటేశ్వరరావు, కె.బాబూరావు, కలపాల దానయ్య, దళిత నేతలు మాతంగి నరసింహారావు, వరిగంజి అర్జునరావు, దాసి బసవరాజు, రత్నకుమార్, సంగీతరావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా లంకే వెంకటేశ్వరరావు



మచిలీపట్నం టౌన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా లంకే వెంకటేశ్వరరావును నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1999 నుంచి 2009 వరకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌లో పనిచేశారు. 2017 నుంచి మొదటి అదనపు జిల్లా కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోం మంత్రి అనిత, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

చల్లపల్లి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : సామాజిక కార్యకర్త కస్తూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐక్యం ఫౌండేషన్ సమకూర్చిన 50 దుప్పట్లను వివిధ ప్రాంతాల్లో చలికి ఇబ్బందులు పడుతున్న వారికి అందజేశారు. డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు, ఐక్యం ఫౌండేషన్ సేవలను అభినందించారు.



నిర్మలా కాన్వెంట్‌లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర



సెయింట్ అన్స్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శన

క్రీస్తు బోధించిన ప్రేమ మార్గంలో నడవాలి

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఏసుక్రీస్తు బోధించిన త్యాగం, ప్రేమ మార్గాలను మానవాళి అలవరచుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నిర్మలా కాన్వెంట్‌లో శనివారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తాను నిర్మలా కాన్వెంటులో చదువుకున్న రోజులు తీపిగుర్తులుగా నిలిచిపోయాయన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మంత్రి కొల్లు రవీంద్రను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ పాల్గొన్నారు. **అవనిగడ్డ :** అవనిగడ్డ సెయింట్ ఆన్స్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించి నాట్యం చేస్తూ ఆకట్టుకున్నారు. చిన్నారులకు బహుమతులు అందజేశారు. భట్టిప్రోలు విచారణ గురువు ఫాదర్ మార్టిన్, సెయింట్ ఆన్స్ స్కూల్ కరస్పాండెంట్ మేరీ థామస్, ప్రిన్సిపాల్ అమలా పుష్పం, వైస్ ప్రిన్సిపాల్ మౌని, డాక్టర్ జోసెఫ్ జోవియల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

దేవనబోయినకు ఘనస్వాగతం



జనసేన కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి దేవనబోయినను సత్కరిస్తున్న జనసేన నేతలు

కోడూరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవనబోయిన వెంకటేశ్వరరావుకు కృష్ణాపురం గ్రామం వద్ద జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. ర్యాలీ నిర్వహించారు. బాణాసంచాల కాల్చారు. పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి దుశ్శాలుగా పూలదండలతో సత్కరించి అభినందించారు. మండల పార్టీ అధ్యక్షుడు మర్రే గంగయ్య, కోట రాంబాబు, బడే భావన్నారాయణ, జరుగు పోతురాజు, పూతబోయిన సాయి, కాగిత రామారావు, ఇజ్జినేని శివాజీ, సిద్ధినేని అశోక్, కడవకొల్లు శ్రీనివాసరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నాగాయలంక : కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్‌గా దేవనబోయిన వెంకటేశ్వరరావు ఎన్నిక పట్ల ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్‌గా బీసీ నేత ఎన్నిక కావటం ఇదే తొలిసారని తెలిపారు. ఇందుకు కృషి చేసిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మంత్రి కొల్లు రవీంద్రతోపాటు కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న న్యాయాధికారి రాజన్ ఉదయ్ ప్రకాష్

ఘంటసాల, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని మొవ్వ జూనియర్ సివిల్ జడ్జి రాజన్ ఉదయ్ ప్రకాష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. న్యాయాధికారి రాజన్ ఉదయ్ ప్రకాష్ మాట్లాడుతూ, గృహహింస, పోక్సో చట్టాలను వివరించారు. న్యాయవాదులు సరస్వతి, శ్రీనివాసరావు, ఎస్సై ప్రతాప్‌రెడ్డి, డ్వాక్రా మహిళలు, వీవోలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



అవనిగడ్డలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుక

అవనిగడ్డ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుక వైసీపీ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. పార్టీ నేతలు కడవకొల్లు నరసింహారావు, చింతలపూడి లక్ష్మీనారాయణ, వేమూరి వెంకట్రావు, నలుకుర్తి పృథ్వీరాజ్, సింహాద్రి వికాస్, సింహాద్రి వెంకటేశ్వరరావు, గోపితదితరులు పాల్గొన్నారు.

14 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

మోపిదేవి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నాగాయితిప్ప పంచాయతీ శివారు పోచిగాని లంక వద్ద కరకట్ట దిగువన పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. 14 బైక్‌లు సీజ్ చేశారు. గ్రామస్థుల సమాచారం మేరకు చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై సుబ్రహ్మణ్యం, సిబ్బందితో మెరుపుదాడి నిర్వహించారు. జూదరులపై కేసులు నమోదు చేశారు.



వైభవంగా ధనుర్మాస పూజలు

పెడన రూరల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ధనుర్మాసం తొలి శనివారం వైష్ణవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేవేంద్ర మదనగోపాలస్వామి, కొప్పల్లి వేణుగోపాలస్వామి, చెన్నూరు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల్లో సుప్రభాత సేవ, తిరుప్పావై సేవ చేశారు. ఈవో తిక్కిశెట్టి రామ్మోహనరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



భక్తిశ్రద్ధలతో హోమగుండం

మోపిదేవి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : పెదకళ్లేపల్లిలో అయ్యప్ప, భవానీ మాలధారులకు నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హోమగుండం నిర్వహించారు. వందలాది మంది దీక్షాపరులు హోమగుండంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు దీక్షాపరులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

TOURS & TRAVELS

కంచి - అరుణాచలం (4 రోజులు) - 5000/-, కేరళ (7 రోజులు) - 11,000/-, ఉడిపి - గోకర్ణ (8 రోజులు) - 14000/-, గోవా (6 రోజులు) - 9000/-, రైలు + బస్సు + భోజనం + హోటల్స్, Swagath Travels, © 81794 10410
AJB- 225676

FLAT FOR SALE

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నీషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413
AJB-225672

PLOT FOR SALE

అమరావతి రాజధానికి దగ్గరలో పొన్నెకల్లు వద్ద 40 ఎకరాల CRDA లే-ఔట్ & AIIMS ఎదురు రోడ్డులో గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్‌లు, ఫ్లాట్స్ కలవు. సెల్ : 90522 72828, 83672 82709
AJB - 407

WANTED

ఓంసాయి మెగా కేటరర్స్, Coal & Coke వ్యాపారము, మాహానాడు రోడ్డు, విజయవాడలో పార్ట్‌టైమ్‌గా పనిచేయుటకు Tally లో అనుభవం గల లేడీ ఎకౌంటెంట్ కావలెను. సెల్ 98480 33854
AJB - 194389

అసిస్టెంట్, టెలికాలర్, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎక్జిక్యూటివ్స్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ జీతం సేలరీ 10వేలు నుండి 50వేలు వరకు ఆసక్తి గలవారు LIC 'Life Plus' పోలీస్ కాంప్లెక్స్, లక్ష్మీటాకీస్ సెంటర్, మచిలీపట్నం, Cell : 62819 10685, lifeplusmtm@gmail.com
AJB -225311

TO-LET

ఒన్‌టౌన్ నందు సింగల్ బెడ్‌రూమ్ ఈస్ట్ ఫేసింగ్ హౌస్ ఇంటికి, Shopకి లేదా గుడౌన్‌కి అద్దెకు కలదు. సంప్రదించుటకు సెల్ నెం.85010 74269
AJB -194386

TO-LET COMMERCIAL

హాస్టల్: 1st & 2nd ఫ్లోర్స్ 12 బెడ్‌రూమ్స్ విత్ ఎటాచ్డ్ బాత్‌రూమ్స్ చుట్టుగుంట VJA BSNL ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అద్దెకు కలదు. © 94905 11849
AJB -225663

ఫర్నిచర్స్ అమ్మకం

సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, బరస్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం స్టార్ట్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. © 99661 09136
AJB - 225670

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, బట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
AJ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, సెల్ : 99854 01166
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ప్రథమ వర్ధంతి



మంచికి మారు పేరుగా,
ఆప్యాయతానురాగాలతో
అందరి మంచిని కాంక్షించే మహోన్నత
వ్యక్తి మీరు. కుటుంబ ఉన్నతికై
అహర్నిశలు కృషి చేసిన మీరు మా నుండి
దూరమై సంవత్సర కాలమైననూ
మీ జ్ఞాపకాలు మా మదిలో చిరస్మరణీయం.
దివికేగాని మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రీ వేములపల్లి రామమోహనరావు (బుజ్జి) గారు
Rtd., APSRTC శివరామపురం (కొత్తూరు)
జననం : 01-07-1941 మరణం : 04-01-2024
భార్య : వేములపల్లి శ్రీలక్ష్మి
కుమారులు - కోడళ్ళు :
వేములపల్లి రంగనాథ్ - నాగవెంకటలక్ష్మి
వేములపల్లి రఘునాథ్ - శ్రీదేవి
మనుమలు : లిఖిత్ సాయి, సహర్ష్
మనుమరాలు : నిధి
సంవత్సరీకము : ది. 22-12-2024 ఆదివారం మోపిదేవి మండలం శివరామపురం (కొత్తూరు) గ్రామంలోని మా స్వగృహమునందు జరుగును.